


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 13 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 267 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## రాజీనామా ఆమోదం



2లో..

# టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన

- -యూపీఎస్సీ, ఇతర రాష్ట్ర కమిషన్లపై అధ్యయనం చేయండి
- -సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చైర్మన్, సభ్యుల నియామకాలు ఉండాలి
- -పది, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి
- -ప్రభుత్వ, ప్రైవేటు వర్సిటీల పనితీరుపై నివేదిక ఇవ్వండి
- -ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం
- -కొత్త కమిషన్ ఏర్పాటు, చైర్మన్ నియామకంపై ఆరా
- -గ్రూప్-1, ఏఈఈ పేపర్ లీక్‌లు, కేసుల పురోగతిపై సమీక్ష
- -రాత్రి 9 గంటల వరకు సచివాలయంలోనే ముఖ్యమంత్రి

**హైదరాబాద్, డిసెంబరు 12(అక్షరం న్యూస్)**
ఎన్నికల హామీల్లో ప్రకటించిన విధంగా.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎసపీఎస్సీ)ను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. నియామక ప్రక్రియలో అత్యంత సమర్థవంతమైన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) విధానం, ఇతర రాష్ట్రాల కమిషన్‌లను సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఢిల్లీ, పలు రాష్ట్రాలకు బృందాన్ని పంపాలని సూచించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకాలు ఉండాలని స్పష్టం చేశారు. ఈ నియామకాలు పారదర్శకంగా జరిగేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. ఉద్యోగ నియామకాల్లో అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని స్పష్టం చేశారు. టీఎసపీఎస్సీపై సీఎం రేవంత్ మంగళవారం సచివాలయంలో సీఎస్ శాంతికుమారి, సీఎం కార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవిగుప్తా, పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. టీఎస్‌పీఎస్సీ ఏర్పాటు, చైర్మన్,

మిగతా 2లో..



### స్పీకర్ ఎన్నికకు

## సహకరించండి..!

### కేసీఆర్‌ను కోరిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, డిసెంబరు 12(అక్షరం న్యూస్)**
అసెంబ్లీ స్పీకర్ ఎన్నికకు సహకరించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తెలంగాణ శాసనసభ వ్యవహారాల మంత్రి డీ శ్రీధర్‌బాబు మంగళవారం కోరారు. యశోద ఆసుపత్రిలో కోలుకుంటున్న కేసీఆర్‌ను మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సుపరిపాలన అందించేందుకు అనుభవాన్ని అందించాలని కేసీఆర్‌ను కోరినట్లు తెలిపారు.త్వరగా కోలుకోవాలని తాము కోరుకుంటున్నామన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యవంతులై అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలన్నారు. స్పీకర్ ఎన్నిక విషయంలో ఏకగ్రీవం అయ్యేలా సహకరించాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. అందరం కలుపుకొని తాము ముందుకుసాగుతామని హామీ ఇచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. కేసీఆర్ ఆరోగ్యం కుదుటపడుతుందని, రెండు మూడు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవుతారని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.

మిగతా 2లో..

### దేశంలోనే బెస్ట్ సిటీ

## హైదరాబాద్..

### వరుసగా ఆరోసారి టాప్!




2లో..

### వచ్చే పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికల్లో

## సత్తా చాటుదాం

### : మాజీ మంత్రి హరీశ్ రావు



**సంగారెడ్డి, డిసెంబరు 12(అక్షరం న్యూస్)**
పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. ఓడిపోయామని కుంగిపోవద్దు..వచ్చే పంచాయతీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఅన్నారు. సంగారెడిలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది ఉన్నా సంగారెడ్డిలో మాత్రం ఈ సారి గులాబీ జెండా ఎగిరింది. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థిగా కష్టపడి పని చేశారని ప్రశంసించారు.

మిగతా 2లో..

### టీఎస్‌పీఎస్సీపై సీఎం రేవంత్ మరో

## సంచలన నిర్ణయం..!





**హైదరాబాద్, డిసెంబరు 12(అక్షరం న్యూస్)**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. టీఎస్‌పీఎస్సీని సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం యూపీఎస్సీతో పాటు ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరును అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. టీఎస "పీఎస్సీ ద్వారా నియామకాలు, నోటిఫికేషన్లకు సంబంధించి మంగళవారం సచివాలయంలో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలోని యూపీఎస్సీతో సహా పలు రాష్ట్రాలకు ఉన్నతాధికారుల బృందాన్ని పంపి అక్కడి నియామకాల అధ్యయనం చేసి.. ప్రక్రియపై నివేదికను రూపొందించి అందజేయాలన్నారు.
కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలు అత్యంత పారదర్శకతతో చేపట్టేందుకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే చైర్మన్, సభ్యుల నియామకాలను సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా పారదర్శకంగా ఉండేలా మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు. కమిషన్‌కు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, కావాల్సిన సిబ్బంది, ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీఎస్ శాంతికుమారి, సీఎం కార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవీ గుప్తా, అడిషనల్ డీజీ సీవీ ఆనంద్, టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, ఆర్థిక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి, సిట్ స్పెషల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

మిగతా 2లో..

### రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అప్పు

## రూ.56,000 కోట్లు

- -ఇంకా రైస్‌మిల్లర్ల వద్ద 88 లక్షల టన్నుల ధాన్యం
- -కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో సంస్థ నిర్వీర్యం
- -పౌల్ట్రీ ఫ్రీడ్, బీర్ల తయారీకి పీడీఎస్ బియ్యం తరలింపు
- -ప్రజలు తినగలిగే బియ్యం ఇస్తేనే లక్ష్యం నెరవేరుతుంది
- -100రోజుల్లో సబ్సిడీ గ్యాస్, వరికి బోనస్ హామీ అమలు
- -పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



2లో..

## ముగ్గురు కొత్త కమిషనర్లు

### హైదరాబాద్ సీపీగా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి
### సైబరాబాద్‌కు అవినాష్ మహంతి.. రాచకొండకు సుధీర్‌బాబు
### నార్కొటిక్ బ్యూరో డైరెక్టర్‌గా సందీప్ శాండిల్య
### స్టీఫెన్ రవీంద్ర, డీఎస్ చౌహాన్ డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్
### త్వరలో మరిన్ని బదిలీలకు రంగం సిద్ధం

**హైదరాబాద్, డిసెంబరు 12(అక్షరం న్యూస్):**
కీలకమైన పోలీసుశాఖపై సీఎం రేవంత్ మార్క్ ప్రారంభమైంది. పోలిసింగ్, అధికారుల పనితీరుపై అవగాహన ఉన్న సీఎం.. పోలీసు అధికారుల పోస్టింగులు, బదిలీల్లో తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన మొదటి దఫా బదిలీల్లోనే అత్యంత కీలకమైన

మిగతా 2లో..



### జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో

## స్వల్ప ఉద్రిక్తత..

**హైదరాబాద్, డిసెంబరు 12(అక్షరం న్యూస్)**
జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీ లో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రభుత్వ భూమిలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. దీంతో జేసీబీ సహాయంతో ఫెన్సింగ్‌ని రెవెన్యూ అధికారులు తొలగించారు. ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఫెన్సింగ్‌ని తొలగించారు. జూబ్లీహిల్స్‌లోని సర్వేనెంబర్ 403లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా

మిగతా 2లో..



# టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన

సభ్యుల నియామక అర్హతలు, గ్రూప్-1, ఏఈఈ తదితర పరీక్ష పేపర్ల లీకేజీపై వివరాలు, కేసుల పురోగతి, విచారణ, తదుపరి కార్యాచరణను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటిదాక చేపట్టిన నియామకాలు, మిగిలినవాటి పరిస్థితి, పరీక్షల నిర్వహణ వివరాలను ఆరా తీశారు. కమిషన్‌కు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, కావాల్సిన సిబ్బంది, ఇతర సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాల పనితీరుపై సమగ్ర నివేదికను సమర్పించాలని కోరారు. గతంలో జరిగిన ఉదంతాలను ప్రస్తావిస్తూ.. పది, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. జూనియర్ కాలేజీలు ఏర్పాటు అవసరం ఎక్కడ ఉందో నివేదిక ఇవ్వాలన్నారు. ప్రధానంగా బాలికలకు కళాశాలల అవసరాన్ని గుర్తించి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఇతర పరీక్షల తేదీలు, నిర్వహణ కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం.

ఉపాధి కేంద్రంగా మూసీ పరివాహకం

హైదరాబాద్‌లో మూసీ నది పరివాహక ప్రాంతాన్ని ఉపాధి, ఆర్థికాభివృద్ధి కేంద్రంగా మార్చాలని సీఎం రేవంత్ ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దడానికి అవసరమైన వనరులను సొంతంగా సమకూర్చుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలో మూసీ ప్రవేశం నుంచి చివ రి వరకు వంతెనలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, అమ్యూజ్‌మెంట్ పార్కులు, హ్యాకర్ జోన్‌లు, పాత్-వేలను ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంలో అభివృద్ధి చేసేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. కాలుష్యాన్ని తగ్గించి, మురుగు నీరు ప్రవహించకుండా అవసరమైన ప్రాంతాల్లో శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి , పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వైద్య, ఆరోగ్య మంత్రి దామోదర, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై సమీక్ష నిర్వహించారు.

మొత్తం 10 గంటలు.. ఒక్కో శాఖకు 2 గంటలు

సుదీర్ఘంగా సమీక్షిస్తున్న సీఎం రేవంత్

ప్రభుత్వంలోని వివిధ శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సుదీర్ఘంగా సమీక్షించారు. దాదాపు 10 గంటల పాటు సచివాలయంలోనే ఉన్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు సచివాలయానికి వచ్చిన ఆయన రాత్రి 8 గంటల వరకు సమీక్షలు నిర్వహించారు. అనంతరం గంట పాటు సందర్శకులను కలిశారు. సమీక్షల సందర్భంగా ఒక్కో శాఖకు రెండు గంటల సమయం కేటాయించడం గమనార్హం. మంగళవారం టీఎస్‌పీఎస్సీ, విద్యా శాఖ, మూసీ రివర్ ఫ్రంట్‌పై సుదీర్ఘంగా చర్చించారు. అధికారుల పవర్ పాయింట్ ప్రజంటేషన్ అనంతరం అన్ని వివరాలపై సీఎం ఆరా తీస్తుండడం గమనార్హం.

# రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అప్పు రూ.56,000 కోట్లు

హైదరాబాద్, డిసెంబరు 12(అక్షరం న్యూస్)

గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు ఆర్థికసాయం అందించకపోవడం, సబ్సిడీలు చెల్లించకపోవడం వల్ల.. కార్పొరేషన్ అప్పులు రూ.56 వేల కోట్లకు, నష్టాలు రూ.11 వేల కోట్లకు చేరాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. కార్పొరేషన్ ఆర్థిక పరిస్థితి చాలా ఆందోళనకరంగా తయారైందని, కేసీఆర్ ప్రభుత్వం దాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని.. ఏటా వడ్డీలకే రూ.3వేల కోట్లు చెల్లించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 18 వేల కోట్ల విలువైన 88 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎలాంటి పూచీకత్తు, గ్యారెంటీ లేకుండా రైస్‌మిల్లర్ల వద్ద ఉండిపోయిందని ఆందోళన వెలిబుచ్చారు. మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన తొమ్మిదన్నర ఏళ్లలో ధాన్యం సేకరణకు, బియ్యం రాయితీకి నయాపైసా ఇవ్వలేదని.. బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చుకునేలా ప్రోత్సహించిందని తెలిపారు. దీంతో పౌరసరఫరాల సంస్థ అప్పుల కుప్పలా తయారైందని పేర్కొన్నారు. పౌరసరఫరాల శాఖకు ఏటా బడ్జెట్ కేటాయింపులు చేసి, సకాలంలో డబ్బులు చెల్లిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. దీనిపై సీఎంతో, ఇతర మంత్రులతో చర్చించిన తర్వాత విధానపరమైన నిర్ణయం తీసుకుంటామన్నారు.

అమలు 'గ్యారెంటీ'..

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో.. పౌరసరఫరాలశాఖకు సంబంధించినవి రెండు హామీలున్నాయి. అవి.. రూ.500కే గ్యాస్ సిలిండర్, వరికి క్వింటాలుకు రూ.500 బోనస్. ఈ రెండు హామీలనూ వంద రోజుల్లో అమలుచేయటానికి కట్టుబడి ఉన్నామని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఇక.. రాష్ట్రంలో పీడీఎస్ ద్వారా పంపిణీ చేసే బియ్యంలో నాణ్యత లేదని ఆయన పేర్కొన్నారు. బీర్ల తయారీకి, పౌల్ట్రీ ఫీడ్‌కు, ఇడ్లీ- దోశ పిండికి కూడా రేషన్ బియ్యమే వినియోగిస్తున్నారని తెలిపారు. కిలోకు రూ.39 చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు పెడుతుంటే.. రేషన్ బియ్యం బ్లాక్‌మార్కెట్‌కు తరలిపోతున్నాయని, దీన్ని మార్చాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. నాణ్యమైన, తినగలిగే బియ్యాన్ని పీడీఎస్ ద్వారా ప్రజలకు పంపిణీచేస్తే ఈ అక్రమాలన్నింటికీ అడ్డుకట్ట పడుతుందని స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలనే డిమాండ్ ప్రజల నుంచి వ్యక్తమవుతోందని.. సీఎం, క్యాబినెట్ దృష్టికి ఈ డిమాండ్‌ను తీసుకెళ్లి కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. అలాగే.. ధాన్యం ప్రొక్యూర్మెంట్‌లో కూడా తప్పిదాలు జరుగుతున్నాయని ఉత్తమ్ తెలిపారు. వడ్డీ, హమాలీ, రవాణా, గన్నీ బ్యాగుల ఖర్చులన్నీ తామే భరిస్తున్నామని కేంద్రం చెబుతున్నా.. ఎక్కడికక్కడ బకాయిలు, అప్పులు పేరుకుపోయి ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలా ఎలా అప్పగించారు?


పౌరసరఫరాలశాఖ, కార్పొరేషన్ అధికారులపై.. మంత్రి ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైస్‌మిల్లర్ల నుంచి ఎలాంటి బ్యాంకు గ్యారెంటీ, ష్యూరిటీ తీసుకోకుండా 88 లక్షల టన్నుల ధాన్యం వారికి ఎలా అప్పగించారు? సకాలంలో ఎందుకు రివకరీ చేయలేదు? బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని కమిషనర్ అనిల్‌కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులను మంత్రి నిలదీసినట్లు తెలిసింది. తొమ్మిదిన్నరేళ్లలో పౌరసరఫరాల సంస్థ నిర్ణయాల్లో చాలా లోపాలు జరిగాయని, అందులో అందరి ప్రమేయం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థలో లోపాలను సరిదిద్ది.. సంస్థను తిరిగి గాడిలో పెట్టడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

# ముగ్గురు కొత్త కమిషనర్లు

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లను బదిలీ చేసింది. సీఎం ఆదేశాల మేరకు ఆరుగురు ఐపీఎసలను బదిలీ చేస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు డీజీపీ (ఆర్గనైజేషన్స్ అండ్ లీగల్) కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్‌గా ఉన్న సుధీర్ బాబును రాచకొండ కమిషనర్‌గా, సైబరాబాద్ జాయింట్ సీపీగా ఉన్న అవినాష్ మహంతిని ఏకంగా సైబరాబాద్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు రాచకొండ సీపీగా ఉన్న దేవేంద్ర సింగ్ చౌహాన్, సైబరాబాద్ సీపీగా ఉన్న స్టీఫెన్ రవీంద్రను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సీఎస్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో హైదరాబాద్ సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను తప్పించి ఆయన స్థానంలో పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా ఉన్న సందీప్ శాండిల్యను ఈసీ నియమించింది. తాజా బదిలీల్లో సందీప్ శాండిల్యను తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కొటిక్ బ్యూరో (టీఎస్ నాబ్) డైరెక్టర్‌గా నియమించారు. రాష్ట్రాన్ని డ్రగ్ రహితంగా మార్చే లక్ష్యాన్ని ఆయనకు సీఎం రేవంత్ నిర్దేశించారు. ప్రస్తుత బదిలీల్లో కీలక స్థానాల్లో బాధ్యతలు చేపట్టిన అధికారులు ముక్కుసూటిగా, నిబంధనల మేరకు పనిచేస్తారనే పేరు ఉంది. వాస్తవానికి, ఆ నిక్కచ్చితనం కారణంగానేగత బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిని పక్కన పెట్టి ఇబ్బందులకు గురి చేసిందన్న వాదనలున్నాయి. అయితే, మంచి ఆఫీసర్లుగా పేరొందిన ఆ అధికారులను ఎంచుకుని మరీ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి కీలక బాధ్యతలు అప్పజెప్పటం విశేషం.

అధికారుల నేపథ్యం..

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి 1994 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. బోధన్ ఏఎస్పీగా కెరీర్ ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా, వరంగల్, మహబూబ్‌నగర్ ఎస్పీగా, గ్రేహౌండ్స్ కమాండెంట్‌గా, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా, అడిషనల్ డైరెక్టర్‌గా, కోస్టల్ సెక్యూరిటీ ఐజీగా, ట్రైనింగ్ ఐజీగా, గ్రేహౌండ్స్ ఐజీగా, ఆక్టోపస్ ఐజీగా, ఏడీజీ గ్రేహౌండ్స్‌గా, ఏడీజీ ఆర్గనైజేషన్స్‌గా పలు విభాగాల్లో విధులు నిర్వహించారు. రాచకొండ సీపీగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ బాబు 2001 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన రాచకొండ జాయింట్ సీపీగా, వరంగల్ పోలీస్ కమిషనర్‌గా పని చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీగా, పలు జిల్లాలకు ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించారు. సైబరాబాద్ కమిషనర్‌గా నియమితులైన అవినాష్ మహంతి 2005 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఆయన గతంలో మెదక్ ఎస్పీగా, సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా, హైదరాబాద్ సీసీఎస్ జాయింట్ సీపీగా, సైబరాబాద్ జాయింట్ సీపీగా, అడిషనల్ సీపీగా పని చేశారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్‌గా నియమితులైన సందీప్ శాండిల్య 1993 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి. ఇటీవల ఎన్నికల సమయంలో హైదరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన శాండిల్య.. విధుల్లో చేరిన మొదటి రోజు నుంచే ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పక్షపాతంగా వ్యవహరించారన్న ఆరోపణల నేపథ్యంలో ఈసీ




ఆదేశాల మేరకు, ఎన్నికలకు ఒక రోజు ముందు ముగ్గురు పోలీసు అధికారులను సస్పెండ్ చేశారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని, డ్రగ్స్ అనే మాట అనటానికే భయపడే పరిస్థితులు తీసుకురావాలని సీఎం రేవంత్ పట్టుదలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో, నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్‌గా సందీప్ శాండిల్యకు బాధ్యతలు అప్పగించటం విశేషం. అయితే, వచ్చే ఏడాది మేలో సందీప్ శాండిల్య పదవీ విరమణ చేయనున్నారు.

త్వరలో మరిన్ని బదిలీలు

ఎన్నికల వేళ విధుల నుంచి తప్పించిన అధికారులతోపాటు పలు కీలక కమిషనర్లు, ఎస్పీలతోపాటు ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు అధికారుల్ని మార్చేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పోలీసుశాఖలో త్వరలో మరిన్ని బదిలీలు ఉంటాయని సమాచారం. రెండో విడతలో పలువురు కీలక ఐపీఎసలను మార్చే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖపై మరో నాలుగు రోజుల్లో సమీక్ష నిర్వహించనున్నారని, ఇప్పటికే నిఘా విభాగం నుంచి సీఎంకు సమాచారం అందిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భవిష్యత్ పోలిసింగ్ ఎలా ఉండాలి, అందుకు అనుసరించాల్సిన విధానాలు, మహిళా భద్రత, మానవ అక్రమ రవాణాను అరికట్టడం తదితర అంశాలపై సీఎం రేవంత్.. పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించనున్నట్లు తెలిపాయి. గత ప్రభుత్వ హయాంలో, పేరుకే ఫ్రెండ్లీ పోలిసింగ్‌గా ఉన్నప్పటికీ సామాన్య ప్రజలకు పోలీసు శాఖ కొంత దూరమైందన్న విమర్శ ఉందని, దానిపైనా సీఎం చర్చిస్తారని ఆ వర్గాలు పేర్కొనాయి.

# ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్‌తోనే ఉంటా : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

కమలాపూర్: తన గొంతులో ప్రాణమున్నంత వరకు కేసీఆర్‌తోనే ఉంటానని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారి హనుమకొండ జిల్లాలోని కమలాపూర్‌కు రావడంతో పద్మశాలీ కమ్యూనిటీ హాల్‌లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు కౌశిక్‌రెడ్డిని కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తానని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీని వీడేదేలేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మాటతప్పకుండా మడమ తిప్పకుండా పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తూచ తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా కేసీఆర్ ఎలాగైతే ఇచ్చారో అలాగే రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలన్నారు. క్వింటాలుకు ఐదు వందల బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని రైతులకు బోనస్ కూడా చెల్లించాలన్నారు.



## దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్..

హైదరాబాద్, డిసెంబరు 12(అక్షరం న్యూస్)

విశ్వనగరంగా దూసుకెళ్తున్న హైదరాబాద్ నగరానికి మరో అరుదైన గుర్తింపు దక్కింది. దేశంలో మెరుగైన జీవన ప్రమాణాలు కలిగిన నగరాల జాబితాలో హైదరాబాద్ నిలిచింది. ఈ మేరకు మెర్సర్స్ క్వాలిటీ ఆఫ్ లివింగ్ ర్యాంకింగ్స్ 2023లో వెల్లడించింది. ఆ తర్వాతి స్థానాల్లో పుణె, బెంగళూరు, చెన్నై నగరాలు నిలిచాయని పేర్కొంది.

ప్రపంచవ్యాప్తంగా మెరుగైన జీవన ప్రమాణాలు కలిగిన నగరాల జాబితాను క్వాలిటీ ఆఫ్ లివింగ్ రిపోర్ట్ పేరిట మెర్సర్స్ కంపెనీ విడుదల చేసింది. ఇందులో వియన్నా ( ఆస్ట్రియా) తొలి స్థానంలో నిలిచింది. ఈ నగరానికి ఉన్న ఘనమైన చరిత్ర, అద్భుతమైన కట్టడాలు, సాంస్కృతికత వంటి వివిధ కారణాలతో వియన్నా అత్యంత జీవన ప్రమాణాలు కలిగిన నగరంగా నిలిచింది. వియన్నా తర్వాత రెండో స్థానంలో జురిచ్ (స్విట్జర్లాండ్), మూడో స్థానంలో ఆక్లాండ్ (న్యూజిలాండ్) నిలిచాయి.

భారత్ విషయానికొస్తే ఈ జాబితాలో హైదరాబాద్ ( 153వ స్థానం) అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత పుణె (154) రెండో స్థానం, బెంగళూరు (156) మూడో స్థానం, చెన్నై ( 161) నాలుగో స్థానం, ముంబై (164) ఐదో స్థానం, కోల్‌కతా (170) ఆరో స్థానం, న్యూఢిల్లీ (172) ఏడో స్థానంలో నిలిచాయి. ఇక ఈ ర్యాంకింగ్స్‌లో ఖార్టౌమ్(సూడాన్) 241వ ర్యాంక్‌తో అట్టడుగున నిలిచింది. ఆ తర్వాత ఇరాక్‌లోని బాగ్దాద్ 240వ ర్యాంకులో ఉంది. ఇక ఆఫ్రికన్ నగరాలైన ఎన్.జమీనా(చాడ్), బంగూయి( సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్) నగరాలు 236, 239 ర్యాంకులతో ఉన్నాయి.

హైదరాబాద్ వాసులకు కంగ్రాట్స్ : కేటీఆర్

మెర్సర్ జాబితా ప్రకారం హైదరాబాద్ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ 2015 నుంచి వరుసగా ఆరోసారి ఈ ఘనత సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరవాసులకు శుభాకాంక్షలు తెలిపారు.

## వచ్చే పంచాయతీ , పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అయినా ఇబ్బందులు ఎదుర్కొని ఎన్నో విజయాలు సాధించామన్నారు. 2004 లో కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణపై కేసీఆర్ కి ఉన్న ప్రేమ ఇతరులకు ఉండదని పేర్కొనర్నారు. 14 ఏండ్లు కష్టపడి, పదవులు గడ్డి పోచల్లా వదిలేసి తెలంగాణ తెచుకున్నామని గుర్తు చేశారు.

అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోలేదు..లేనప్పుడు కుంగిపోలేదు. బీఆర్ఎస్ అధికార పక్షంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా మనమెప్పుడు ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టింది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. వాళ్లు మనకంటే బాగా చేయాలని కోరుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం కొట్లాడుదాం.

ప్రజల సమస్యలపై పోరాడే వారికే భవిష్యత్తు మనకే ఉంటుందని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అందరం కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓటమిపై సమీక్ష జరుపుదాం. తప్పొప్పులు సరి చేసుకొని ప్రజల పక్షాన నిలబడుదామన్నారు.

## స్పీకర్ ఎన్నికకు సహకరించండి..!

స్పీకర్ నామినేషన్‌కు హాజరవనున్న కేటీఆర్

శాసన సభ స్పీకర్ ఎన్నికకు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు నేతలు హాజరవనున్నారు. స్పీకర్ ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. మంత్రి శ్రీధర్‌బాబు స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించాలని కేసీఆర్‌ను కోరిన నేపథ్యంలో.. నామినేషన్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరవుతారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజీనామా ఆమోదం

ఢిల్లీ : కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం (నిన్న) ఎంపీ పదవీకి రాజీనమా చేశారు. ఈ రాజీనామాని మంగళవారం (ఈరోజు) లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది మంత్రిగా కోమటిరెడ్డి నియమితులయిన విషయం తెలిసిందే. కాగా గత సార్వత్రిక ఎన్నికల్లో భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి కోమటిరెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే.

## టీఎస్‌పీఎస్సీపై సీఎం రేవంత్ మరో సంచలన నిర్ణయం..!

టీఎస్‌పీఎస్సీ సభ్యుడు ఆర్ సత్యనారాయణ రాజీనామా

టీఎస్‌పీఎస్సీ సభ్యుడు ఆర్ సత్యనారాయణ రాజీనామా చేశారు. తాను ఏ తప్పు చేయలేదు.. అయినా తప్పుకుంటున్నానని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమ బాధ్యత నిర్వర్తించే వాతావరణం లేదు అని పేర్కొన్నారు. కొత్త కమిషన్ ఆధ్వర్యంలోనే నియామకాలు జరగాలన్న ఉద్యోగార్థుల ఆకాంక్షలను గౌరవిస్తున్నాను. ఇప్పుడే కాదు.. తన విద్యార్థి జీవిత కాలం నుంచి కూడా తాను నిరుద్యోగుల పక్షమే. ఇక ముందు కూడా నిరుద్యోగుల పక్షమే. మీ అందరి ఆశలు, ఆకాంక్షలు వీలైనంత త్వరగా నెరవేరాలని కోరుకుంటున్నానని సత్యనారాయణ పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో స్వల్ప ఉద్రిక్తత..

యశ్ రాజ్ కన్స్‌ట్రాక్షన్ సంస్థ ఆక్రమించింది. దీంతో మంగళవారం(నేడు) ఫెన్సింగ్‌ని రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. ఫెన్సింగ్ కూల్చి వేసే సమయంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎమ్మార్వో యష్ రాజ్ కన్స్‌ట్రాక్షన్ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ ల్యాండ్ తాము కొనుగోలు చేశామని యష్ రాజ్ కన్స్‌ట్రాక్షన్ తెలిపింది. 43 సర్వే నెంబర్లలో ఉన్న ల్యాండ్‌ను 403లో క్లెయిమ్ చేస్తున్నారని ఎమ్మార్వో యష్ రాజ్ కన్స్‌ట్రాక్షన్ నిర్వహకులకు తెలిపారు. ఎట్టకేలకు ఫెన్సింగ్ తొలగించి ఇది ప్రభుత్వ స్థలమని రెవెన్యూ సిబ్బంది బోర్డు పాతారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకుడు పత్తి శ్రీనివాస్.

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 12 /అక్షరాలు న్యూస్ :/

ఖమ్మం ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకుడు పత్తి శ్రీనివాస్ మంగళవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు నిండు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయి అని తెలిపారు.



# చంద్రయాన్-3 విజయం తరువాత ఇస్రో దూకుడు..

హైదరాబాద్, డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)

చంద్రయాన్-3 విజయంతో దూకుడు మీదున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రుడిపైకి వ్యోమగామిని పంపేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. 2040 కల్లా ఆస్ట్రోనాట్‌ను పంపే లక్ష్యం పెట్టుకున్న ఇస్రో ఇప్పటికే వాయుసేనకు చెందిన నలుగురు పైలట్లను వ్యోమగాములుగా శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసింది. ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ ఇటీవలే ఈ విషయాన్ని వెల్లడించారు. "గగన్‌యాన్ ప్రయోగంతో ఇస్రో అంతరిక్ష రంగంలో తదుపరి అడుగులు వేస్తోంది. భూమికి సమీపంగా ఉండే లో ఎర్త్ ఆర్బిట్‌లో (కక్ష్య) ఇద్దరు లేదా ముగ్గురు వ్యోమగాములను పంపేందుకు సన్నద్ధమవుతోంది. అంతరిక్షంలో మూడు రోజులు గడిపాక వారు సురక్షితంగా భూమికి తిరిగొస్తారు" అని మనోరమా ఇయర్ బుక్‌లో ప్రచురితమైన కథనంలో ఇస్రో చీఫ్ పేర్కొన్నారు. చంద్రుడిపైకి వ్యోమగామిని దింపే క్రమంలో గగన్‌యాన్ మిషన్‌ను తొలి మజిలీగా ఇస్రో భావిస్తున్న విషయం తెలిసిందే.

బతిమాలుతున్నా మొండికేస్తున్న ఉద్యోగులు.. షాకిచ్చేందుకు సిద్ధమైన ఇన్ఫోసిస్!

ఇస్రో ఎంపిక చేసిన వాయుసేన పైలట్లు ప్రస్తుతం బెంగళూరులోని వ్యోమగామి శిక్షణ కేంద్రంలో ట్రెయినింగ్‌లో పాల్గొంటున్నారని ఎస్. సోమనాథ్ వెల్లడించారు. ఎస్. సోమనాథ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్‌కు సెక్రెటరీగా, స్పేస్ కమిషన్‌కు చైర్మన్‌గా ఉన్న విషయం తెలిసిందే.

గగన్‌యాన్ మిషన్ ద్వారా ఇస్రో.. వ్యోమగాముల భద్రతకు కీలకమైన హెచ్‌ఎల్‌వీఎమ్-3 వ్యోమనౌక, వ్యోమగాములు కూర్చునే ఆర్బిటాల్ మాడ్యూల్, ప్రాణాధార వ్యవస్థలను అభివృద్ధి చేస్తోంది. అయితే, గగన్‌యాన్‌కు ముందు ఇస్రో అనేక సన్నాహక మిషన్లను చేపడుతోంది. వీటిలో ఎయిర్ డ్రాప్ టెస్ట్, ప్యాడ్ అబార్ట్ టెస్ట్, వ్యోమనౌకపై ప్రయోగాలతో పాటు చిట్టచివరిగా గగన్‌యాన్ మిషన్‌తో పోలిన రెండు మానవ రహిత ప్రయోగాలు (జీ1, జీ2) కూడా నిర్వహిస్తుంది. ఈ దిశగా ఇస్రో ఇప్పటికే టెస్ట్ వెహికిల్ ప్రయోగాన్ని నిర్వహించింది. అత్యవసర సమయాల్లో వ్యోమగాములు తప్పించుకునేందుకు



అవసరమైన క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ను ఈ ప్రయోగంలో దిగ్విజయంగా పరీక్షించింది. 2025లో చేపట్టబోయే గగన్‌యాన్ మిషన్‌కు ఈ విజయాలు అత్యంత కీలకమని సోమనాథ్ వ్యాఖ్యానించారు. సూర్యుడి అధ్యయనం కోసం ఇస్రో తొలిసారిగా చేట్టిన ఆదిత్య ఎల్-1 ప్రయోగం కూడా సంస్థకు కీలకమైదని చైర్మన్ సోమనాథ్ పేర్కొన్నారు. ఆదిత్య ఎల్1 ఐదేళ్ల పాటు తన కార్యక్రమాలు కొనసాగించనుంది.

## 'తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్' పుస్తకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అలాగే ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మతో పాటు ఆశాఖ ఉన్నతాధికారులు మంత్రిని కలసి అభినందనలు తెలిపారు.రాష్ట్రాభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ రూపొందించిన 'తెలంగాణ స్టేట్ ఎట్ ఏ గ్లాన్స్ అనే పుస్తకాన్ని మంత్రి బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ చట్టాల బిల్లులు ఉపసంహరణ..

## కొత్త ముసాయిదా బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన అమిత్ షా..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)

క్రిమినల్ చట్టాలను మార్చే మూడు బిల్లులను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మంగళవారం ఉపసంహరించుకున్నారు. పార్లమెంటరీ కమిటీ సిఫారసులతో కూడిన కొత్త ముసాయిదా బిల్లులను ఆయన లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ నెల 14న బిల్లుల చర్చ జరుగుతుందని.. 15న చర్చలో సమాధానాలు ఇవ్వనున్నట్లు అమిత్‌షా తెలిపారు. హోం వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ సిఫారసులను పొందుపరిచేందుకు అనేక సవరణలను తీసుకువచ్చేందుకు బదులుగా.. మార్పులను చేస్తూ కొత్త బిల్లులను తీసుకురావాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. బిల్లులుపై గురువారం చర్చ ఉంటుందని.. శుక్రవారం ఓటింగ్ జరుగుతుందని అమిత్ షా విపక్ష సభ్యులకు పేర్కొన్నారు.

అయితే, మూడు బిల్లులను అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీనిపై షా స్పందిస్తూ.. ముసాయిదా చట్టాలను అధ్యయనం చేసేందుకు సభ్యులకు 48 గంటల సమయం ఉండేలా బిల్లులను మంగళవారం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రధానంగా ఐదు విభాగాల్లో మార్పులు చేశామని, వ్యాకరణం, భాషకు సంబంధించిన మార్పులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇండియన్ జ్యుడీషియల్ కోడ్ బిల్లు, ఇండియన్ సివిల్ డిఫెన్స్ కోడ్ మూడు బిల్లులను జాయింట్ కమిటీకి పంపాలన్న సూచనలను షా తిరస్కరించారు. స్టాండింగ్ కమిటీ అనేక సిఫార్సులు చేసిందని చెప్పారు. మూడు బిల్లులపై చర్చకు మొత్తం 12 గంటల సమయం ఇచ్చినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు.

ప్రస్తుతం దేశంలో అమలవుతున్న బ్రిటిష్ కాలానికి చెందిన ఇండియన్ పీనల్ కోడ్-ఐపీసీ, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్-సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ చట్టాలను మార్చాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. వాటి స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్యం



చట్టం తీసుకురావాలని నిర్ణయించింది. గత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం బిల్లును సభ ముందుకు తీసుకువచ్చింది. ఆ తర్వాత వాటిని పార్లమెంట్ కమిటీ పరిశీలనకు పంపింది. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో ఆయా బిల్లులను ఆమోదించాలని చూస్తున్నది. ఇందులో భాగంగా ఆయా బిల్లులను కేంద్రమంత్రి మంగళవారం సభలో ప్రవేశపెట్టారు. కొత్త చట్టాల్లో కేంద్రం పలు కీలక మార్పులు చేసింది. ఇందులో తీవ్రవాద నిర్వచనాన్ని సైతం మార్చింది. ఆర్థిక అంశాల్లో జరిగే నేరాలను కూడా తీవ్రవాదంగా పరిగణిస్తూ మార్పు చేయగా.. ఇది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణలో పెరగనున్న చలి.. హెచ్చరించిన వాతావరణశాఖ..!



హైదరాబాద్, డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)

హైదరాబాద్‌లో రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలకు పడిపోయే సూచనలున్నాయని పేర్కొంది. ఆకాశం నిర్మలంగా ఉంటుందని చెప్పింది. డిసెంబర్ 19 వరకు తెలంగాణతో పాటు ఏపీలోనూ వర్షాలు కురిసే అవకాశం లేదని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

వారం రోజుల పాటు తుఫానులు ఏర్పడే పరిస్థితులు లేవని తెలిపింది. ఇటీవలే మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. మళ్లీ తుఫాన్ వచ్చే అవకాశాలు లేవని తుఫాన్ హెచ్చరికల విభాగం పేర్కొంది. ప్రస్తుతం మాల్దీవుల వద్ద ఉపరితల ఆవర్తనం ఉందని, దాంతో తెలుగు రాష్ట్రాలపై ఎలాంటి ప్రభావం ఉండదని తెలిపింది.

# పౌరులకు రిలీఫ్.. మరోమారు ఆధార్ ఫ్రీ అప్‌డేట్ గడువు పెంపు.. ఎప్పటివరకంటే..?!





న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)

ఇప్పుడు దేనికైనా ఆధార్ కార్డు తప్పనిసరి. ఇంతకుముందే ఆధార్ తీసుకున్న వారు పదేండ్ల తర్వాత తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవడానికి భారత్ విశిష్ట ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఈ నెల 14 వరకు గడువు ఇచ్చింది. కానీ తాజాగా మరోసారి ఉచితంగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవడానికి యూఐడీఏఐ అవకాశం కల్పించింది. దీంతో వచ్చే ఏడాది అంటే 2024 మార్చి 14 వరకూ ఫ్రీగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవచ్చు. ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుండటంతో గడువు పొడిగించాలని నిర్ణయించామని ఉడాయ్ ఓ ప్రకటనలో తెలిపింది. గడువు దాటిన తర్వాత ఫీజు చెల్లించి ఆధార్ పత్రాలు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది.

ఆధార్ కార్డు కోసం పేరు రిజిస్టర్ చేసుకున్న తేదీ నుంచి పదేండ్లు పూర్తయిన తర్వాత తగిన పత్రాలతో ఆధార్ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేసుకోవాలని ఇంతకుముందే పౌరులకు ఉడాయ్ సూచించింది. కనుక ఇక నుంచి ప్రతి ఒక్కరూ పదేండ్లకోసారి గుర్తింపు కార్డు, అడ్రస్ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రిపాజిటరీ (సీఐడీఆర్)లోని వివరాలు అప్‌డేట్ చేసుకోవాలని వెల్లడించింది. ఈ ప్రక్రియతో పౌరుల వ్యక్తిగత సమాచారం ఎప్పటికప్పుడు సీఐడీఆర్‌లో అప్‌డేట్ అవుతూ ఉంటుందని, దీనివల్ల ఖచ్చితమైన సమాచారం నిక్షిప్తమవుతుందని వివరించింది.

ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయాల్సిన వారు.. ఉడాయ్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలు సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డ్, ఓటరు గుర్తింపు కార్డు, కిసాన్ ఫోటో పాస్‌బుక్, పాస్ బుక్ తదితర డాక్యుమెంట్లను గుర్తింపు, చిరునామా లకు ధ్రువీకరణ పత్రాలు వాడవచ్చు. విద్యార్థులైతే వారి విద్యా సంస్థ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ), మార్క్ షీట్, పాన్/ ఈ-పాన్, డ్రైవింగ్ లైసెన్స్ కూడా గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగ పడతాయని పేర్కొంది. అలాగే మూడు నెలల్లోపు చెల్లించిన విద్యుత్, వాటర్, గ్యాస్, టెలిఫోన్ బిల్లుల రశీదులు కూడా అడ్రస్ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించవచ్చునని ఉడాయ్ తెలిపింది. ధ్రువీకరణ పత్రాల స్కాన్డ్ పత్రాలను 'మై ఆధార్' వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

## ఆస్పత్రి బెడ్‌పై నుంచి అభిమానులకు కేసీఆర్ కీలక సందేశం..



హైదరాబాద్, డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)

తుంటి గాయంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. తనను చూసేందుకు యశోద ఆసుపత్రికి దయచేసి రావ్వొద్దని కోరారు. తనతో పాటు వందలాది మంది పేషెంట్లకు ఇబ్బంది కలగకూడదన్నారు. ఇన్ఫెక్షన్ సోకుతుందని వైద్యులు తనను బయటకు పంపడం లేదన్నారు. తాను ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నానని.. త్వరలోనే సాధారణ స్థితికి చేరుకొని మీ ముందుకు వస్తానన్నారు. ఈ మేరకు ఆసుపత్రి బెడ్ నుంచి వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

ఈ రోజు వివిధ ప్రాంతాల నుంచి, రాష్ట్రం నుంచి వందలాది, వేలాదిగా తరలివచ్చిన అభిమానులందరికీ నా హృదయపూర్వక వందనాలు. అనుకోకుండా జరిగిన యాక్సిడెంట్‌తో యశోద హాస్పిటల్‌లో చేరాను. ఈ సందర్భంలో వైద్య బృందం నన్ను సీరియస్‌గా హెచ్చరించింది. అదేంటంటే ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దాంతో సమస్య ఇంకా పెరిగి చాలా అవస్థలు వస్తాయి. దాంతో నెలల తరబడి బయటకు పోలేరని చెబుతున్నారు. దాన్ని గమనించి, దయచేసి మీ అభిమానానికి వెయ్యి చేతులెత్తి దండం పెడుతున్నాను. మీరందరూ బాధపడకుండా మీ స్వస్థలాలకు మంచిగా, క్షేమంగా వెనుదిరిగి వెళ్లాలి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.. ఇంకో పది రోజుల వరకు ఎవరూ కూడా తరలిరావొద్దని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. హాస్పిటల్‌లో మనం కాకుండా వందలాది మంది కూడా ఇక్కడ ఉన్నారు. వాళ్ల క్షేమం కూడా మనకు ముఖ్యం. కాబట్టి మీరు అన్యదగా భావించకుండా, క్రమశిక్షణతో మీ ఇళ్లకు చేరండి. మంచిగ అయిన తర్వాత నేను ప్రజల మధ్యన ఉండేవాన్నే కాబట్టి, మనం కలుసుకుందాం. దానికి ఇబ్బంది లేదు. దయచేసి నా కోరికను మన్నించి, నా మాటను గౌరవించి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నా విజ్ఞప్తిని మీరు తప్పకుండా మన్నిస్తారని భావిస్తున్నాను' కేసీఆర్ పేర్కొన్నారు.

# అమిత్‌షాకు అదో అలవాటు ఉంది: రాహుల్ విసుర్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)

దేశ తొలిప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కశ్మీర్ విషయంలో ఘోర తప్పదాలకు పాల్పడ్డారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన విమర్శలపై కాంగ్రెస్ ఎంపీ, నెహ్రూ మునిమనుమడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. అమిత్‌షాకు చరిత్ర తిరగరాసే అలవాటు ఉందని వ్యంగ్యోక్తులు విసిరారు."పండిట్ నెహ్రూ దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఏళ్ల తరబడి జైళ్లలో ఉన్నారు. అమిత్‌షాకు చరిత్ర తెలియదు. తెలుసుకుంటారని కూడా నేను ఆశించడం లేదు. అయితే, చరిత్రను తిరగరాయడం ఆయనకు అలవాటుగా మారింది" అని మంగళవారంనాడు పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ రాహుల్ అన్నారు. ప్రజా సమస్యలను తప్పుదారి పట్టించేందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.

షా ఏమన్నారు?

జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్ధించిన అనంతరం అమిత్‌షా మీడియాతో మాట్లాడుతూ, నెహ్రూ రెండు తప్పిదాలు చేశారంటూ వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌తో యుద్ధంలో కాల్పుల విమరణను ప్రకటించడం మొదటి తప్పిదమని, కశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకువెళ్లడం రెండవదని అన్నారు. పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో నెహ్రూ కాల్పుల విరమణ ప్రకటించకుండా ఉంటే పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) అనేది ఉండేదే కాదని, మన దేశం (భారత్) గెలిచేదని అన్నారు. రెండు రోజులు నెహ్రూ ఓపిక పట్టి ఉంటే కశ్మీర్ మొత్తం మనదే అయ్యేదని వ్యాఖ్యానించారు. నెహ్రూ లేకుండా కశ్మీర్ లేదని కొందరు చెబుతున్నారని, హైదరాబాద్ సమస్య ఎదుర్కొన్నప్పుడు నెహ్రూ అక్కడకు వెళ్లారా? లక్షద్వీప్, జునాగఢ్, జోథ్‌పూర్ వెళ్లారా? అని ప్రశ్నించారు. కశ్మీర్ మాత్రమే వెళ్లేవారని, అయితే ఆ విషయం కూడా అంసపూర్ణంగానే వదిలేశారని అన్నారు. కాగా, అమిత్‌షా వాదనను కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ తప్పుపట్టారు. అమిత్‌షా పూర్తి అవాస్తవాలు చెబుతున్నారని అన్నారు. ఇండియన్ ఆర్మీ కమాండర్-ఇన్-చీఫ్ రాయ్ బుచెర్ అప్పటి ప్రభుత్వానికి ఇచ్చిన సలహా మేరకే కాల్పుల విరమణ చోటుచేసుకుందని చెప్పారు.



## మహిళను వివస్త్రను చేసి స్తంభానికి కట్టేసి దాడి



బెంగుళూరు: కర్ణాటకలోని బెళగావి జిల్లాలో దారుణ ఘటన వెలుగు చూసింది. మహిళను వివస్త్రను చేసి స్తంభానికి కట్టి దాడి చేశారు. బెళగావి జిల్లాలోని వంటమూరి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రేమించి పరారంవడంతో యువకుడి తల్లిపై యువతి కుటుంబం దాడి చేసింది. గ్రామంలోని ఓ యువతిని బాదితురాలి కుమారుడు కొన్నేళుగా ప్రేమిస్తున్నాడు. పెళ్లికి అంగీకరించరనే కారణంతో ప్రేమికులు పరారీలో ఉన్నారు. దీంతో యువకుని ఇంటిపై యువతి కుటుంబ సభ్యులు దాడి చేశారు. యువకుడి తల్లిని యువతి కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపరిచారు. ఆదివారం రాత్రి దాడి అనంతరం వివస్త్రను చేసి స్తంభానికి కట్టేశారు. దారుణ ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో కేసు నమోదు చేశారు. మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందుతులపై కఠిన చర్యలు తీసుకుంటామని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తెలిపారు

# 'నారీ శక్తి' కే సీఎం పీఠం.. రేసులో ఈ 9 మంది

జైపూర్: రాజస్థాన్ కొత్త ముఖ్యమంత్రిగా ఎవరిని ఎన్నుకున్నారనే సస్పెన్స్ కొనసాగుతోంది. బీజేపీ ఈసారి "నారీ శక్తి"కే పెద్దపీట వేసే అవకాశాలున్నాయని బలంగా వినిపిస్తోంది. అయితే మంగళవారం మధ్యాహ్నం 4 గంటలకు బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశానంతరం ఈ సస్పెన్స్‌కు తెరపడనుంది. బీజేపీ కేంద్ర పరిశీలకుల సమక్షంలో ఈ సమావేశం జరుగనున్నట్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే భజన్‌లా శర్మ తెలిపారు. కేంద్ర పరిశీలకులుగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు సరోజ్ పాండే, జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద తవడే ఇప్పటికే జైపూర్ చేరుకున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 199 స్థానాలకు 115 సీట్లు బీజేపీ గెలుచుకుంది.

సీఎం రేసులో ఉన్న మహిళా నేతలు

1.వసుంధరా రాజే సింధియా: రాజే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఝుల్రాపటన్ నియోజకవర్గం నుంచి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌లాల్ చౌహాన్‌పై 53,193 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

2.దియా కుమారి: విద్యానగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభహ్యర్థి సీతారామ్ అగర్వాల్‌పై 71,368 ఓట్ల అధిక్యంతో దియా కుమారి గెలుపొందారు.

3.అనిత భదేల్: అజ్మీర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ద్రౌపది కోలిపై 4.446 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.



4.సిద్ధి కుమారి: బికనెర్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి యష్‌పాల్ గెహ్లోట్‌పై 19,303 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు.

5.డాక్టర్ మంజు బాఘ్‌మార్: జయల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మంజు దేవిపై 1,563 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు.

6.దీప్తి కిరణ్ మహేశ్వరి: రాజ్‌సమండ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నారాయణ్ సింగ్ భాటిపై 31,962 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు

7.కల్పానా దేవి: లాడ్‌పుర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నైముద్దీన్ గుడ్డూపై 25,522 ఓట్ల అధిక్యంతో గెలిచారు.

8.శోభా చౌహాన్: సోజత్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నిరంజన్ ఆర్య చేతిలో 31,772 ఓట్ల తేడాతో గెలుపొందారు.

9.నౌక్షమ్ చౌదరి: కమాన్ నియోజవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థి ఎం.అహ్మద్‌పై 13,906 ఓట్ల అధిక్యంతో గెలిచారు.

# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలపై అధికారులతో సమీక్ష సమావేశం



**భద్రాచలం డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సెక్టార్లకు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22వ తేదీ సాయంత్రం తెప్పోత్సవం, 23వ తేదీ ఉదయం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారుల ఆదేశించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. గోదావరి లోతును తెలియజేయు విధంగా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. 22వ తేదీన నది ఐలాండ్లో బాణాసంచాలు కాల్చటంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. దేవస్థానం, స్నానాల ఘాట్ వంతెన, కరకట్టలను విద్యుద్ధీ కరణ చేయాలని చెప్పారు. మొత్తం మండపాన్ని 7 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్ కు బారి కేడింగ్ చేయాలని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 22, 23 రెండు రోజులు అత్యంత ముఖ్యమైన రోజులని అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సురక్షిత మంచినీరు, ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని మిషన్ భగీరథ, పౌరసరఫరాలు, ఆహార తనిఖీ అధికారులను ఆదేశించారు. తెప్పలోనికి అనుమతించే వ్యక్తులకు పాసులు జారీ చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని డిపివోకు సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో భక్తులకు సురక్షిత మంచినీరు అందించేందుకు

ఏర్పాట్లు చేయాలని, మంచినీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. లాంచీ పటిష్టతను తనిఖీ చేసి ఇరిగేషన్ అధికారులు ధ్రువీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పర్ణశాలకు కూడా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రాచలం బస్టాండ్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బస్టాండ్ పరిశు భ్రంగా ఉంచాలని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపెట్టాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు.



దేవాలయ పరిసరాల్లో ఆరు అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు 25 మంది డాక్టర్లు, 85 మంది పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర సేవలకు బెడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. సమీప రాష్ట్రంలో జిల్లాకు సరిహద్దునున్న ప్రాంతంలో మద్యం అమ్మకాలు నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే 22, 23 తేదీల్లో మాంసపు విక్రయాలు నిలుపుదల చేయాలని చెప్పారు. పార్కింగ్, ట్రాఫిక్ ఆంక్షలు ఆర్టీవో, పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సమస్య వస్తే తక్షణమే సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. హోటల్స్ లో తిను బండారాలను తనిఖీ చేయాలని, అధిక ధరలకు విక్రయించకుండా ధరలు నిర్ణయించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం, దేవస్థానం, తెప్పోత్సవం జరుగు ప్రాంతాలను పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండపంలో భక్తులు తిలకించేందుకు ఎల్ఈడి టివిలు ఏర్పాటు చేయాలన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడం కోసమే వైజ్ఞానిక ప్రదర్శనలు

**19 తేదీ నుండి 21వరకు 2023-24 జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు,**

**జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ డిఏవి పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడం కోసమే వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, వైఖరులు, విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి, ఆసక్తులు పెంచి భవిష్యత్ లో భావి శాస్త్రవేత్తలుగా ఎదగడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి ఏడాది జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ఈ ఏడాది 2023 - 24 సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక ప్రోత్సాహంతో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పాల్వంచ పట్టణంలో నిర్వహించబోతున్నామని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొనున్నారని అన్నారు. గతంలో జిల్లా లోని వివిధ పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో వివిధ పోటీలలో పాల్గొని రాణించారని ఆయన తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రధాన అంశం సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సొసైటీ ప్రధాన అంశంగా తీసుకొని ఉప అంశాలు వ్యవసాయం, సమాచారం - రవాణాజీవన విధానం - పర్యావరణం, కంప్యుటేషన్ థింకింగ్ తదితర అంశాలపై వైజ్ఞానిక ప్రదర్శన ఉంటుందని ఆయన అన్నారు. ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు పాల్వంచ కేటిపిఎస్ డిఏవి పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు పాఠశాల యాజమాన్యాల ఆధ్వర్యంలో జరిగే పాఠశాల విద్యార్థులు పోటీలలో పాల్గొనటానికి అర్హులు, జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ పోటీలలో సీనియర్స్, జూనియర్స్, ఉపాధ్యాయ శిక్షణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనవలసి వుంటుందన్నారు. సీనియర్ విభాగం లో 9 నుండి 12 వ తరగతి చదివే విద్యార్థులు, జూనియర్ విభాగం లో 6 నుండి 8వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు.

నిబంధనలు : ఒక ఎగ్జిబిట్ కి ఒకరు లేదా ఇద్దరు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని, ప్రతి పాఠశాల నుండి తప్పనిసరిగా 3 నుండి 5 అంశాలపై ప్రదర్శన నిర్వహించాలని, ప్రతి పాఠశాల నుండి ఒక గైడ్ టీచర్ మాత్రమే ప్రదర్శన కు రావాల్సి వుంటుందని, ఐటిడిఏ పాఠశాలల ఎగ్జిబిట్స్ కు ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు, గైడ్ టీచర్స్ కు మాత్రమే ఉచిత భోజనం, రాత్రి బస వసతి సౌకర్యాలు కలగచేయడం జరుగుతుందన్నారు శీతాకాలాన్ని దృష్టిలో వుంచుకొని దూర ప్రాంతాల నుండి హాజరయ్యే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రాత్రి బస వినియోగించుకునే వారు స్వెటర్స్ దుప్పట్లు తీసుకొని రావాల్సి వుంటుందన్నారు. బాల, బాలికలకు వేరు వేరు గా వసతి సౌకర్యం వుంటుందని, ఉపాధ్యాయులు ప్రదర్శించే అంశాలు, తరగతి గదిలో నూతన బోధన విధానాలకు సంబంధించిన టెక్నిక్స్, మెటీరియల్ కు సంబంధించిన ఎగ్జిబిట్స్ ప్రదర్శించాలని, టీచర్ ట్రైనీలు ప్రదర్శించే అంశాలు, బి.ఎడ్ కళాశాల చదువుతున్న విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు బోధన విధానాలకు సంబంధించినవి ఉండాలన్నారు. సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శనలు చేసే విద్యార్థులకు సెమినార్ నిర్వహించబడుతుందని, ఈ ఏడాది సెమినార్ అంశం " మిల్లెట్స్ ఫర్ హెల్త్ అండ్ సస్టైనబుల్ ప్లానెట్" అనే అంశం పై వుంటుందని, సెమినార్ తో పాటు క్విజ్, వ్యాస రచన, శాస్త్రవేత్తలతో ఉపన్యాసాలు వుంటాయని, సైన్స్ ఫెయిర్ నిర్వహణ సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి రిసెప్షన్ కమిటీ, క్రమశిక్షణ కమిటీ, కల్చరల్ కమిటీ, ఫుడ్ కమిటీ, అకామడేషన్ కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, మంచి నీరు, శానిటేషన్ కమిటీ, విద్యుత్ కమిటీ, స్టేజ్ మానిటరింగ్ కమిటీ, జ్యూరీ కమిటీ, అసిస్టెంట్ కమిటీ, ప్రెస్ కమిటీ, ప్రైజ్ అండ్ సర్టిఫికెట్ కమిటీలు, డాక్యుమెంటేషన్ కమిటీ లతో పాటు మరికొన్ని అవసరమ్మైన కమిటీలు కూడా వుంటామన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక, జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని, వీరితో పాటు సెమినార్ లో ప్రథమ బహుమతి సాధించిన వారిని, ఉపాధ్యాయుల నుండి ఒకరిని, టీచర్ ట్రైనీస్ నుండి ఒకరిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు చారి వెల్లడించారు.



# రికార్డు స్థాయిలో 3,917.52 కిలోల స్మగ్లింగ్ బంగారం జప్తు..

గత జనవరి నుంచి అక్టోబర్ వరకు రికార్డు స్థాయిలో 3,917.52 కిలోల స్మగుల్డ్ బంగారాన్ని జప్తు చేసినట్లు కేంద్రం తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ వరకు బంగారం స్మగ్లింగ్‌పై దేశవ్యాప్తంగా 4,798 కేసులు నమోదు చేశామని కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల్లో వెల్లడించారు. 2020లో 2,567 కేసుల్లో 2,155 కిలోల స్మగుల్డ్ బంగారం, 2021లో 2,445 కేసుల్లో 2,383 కిలోల స్మగుల్డ్ బంగారం 2022లో 3,982 కేసుల్లో 3,502.16 కిలోల స్మగుల్డ్ బంగారాన్ని జప్తు చేసినట్లు పంకజ్ చౌదరి తెలిపారు.

ఇతర దర్యాప్తు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ విమానాశ్రయాలతో సహా వివిధ రూట్లలో బంగారం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు కస్టమ్స్ అధికారులు, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు నిరంతరం నిఘా పెట్టినట్లు పంకజ్ చౌదరి చెప్పారు. భారతీయులతో కలిసి విదేశీయులు సిండికేట్‌గా వ్యవహరించిన ఘటనల్లో 2020 నుంచి ఏడు కేసులు నమోదయ్యాయని వివరించారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్టు



**భద్రాచలం డిసెంబర్ 12 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో అంతర్ జిల్లా దొంగను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. 15 తులాలు బంగారం ఒక ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు భద్రాచలం పట్టణ సీఐ పి. నాగరాజు రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. నెలరోజుల క్రితం భూపాలపల్లికి చెందిన దురిశెట్టి స్వామి నిరంజన్ అనే దొంగ మరి కొంత మంది భద్రాచలంలోని గోల్డుస్మిత్ కాలనీ కి చెందిన ఉండు మాధవ రావు అనే వ్యక్తి ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువా పగులగొట్టి దానిలో ఏమి దొరక్కపోతే ఇంటి ముందు నిలిపి ఉంచిన హోండా షైన్ బండిని దొంగిలించాడని, ఇంటి యజమాని మాధవరావు ఫిర్యాదు చేయడంతో ఇట్టి పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా, 20.11.2023 ఈ దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులు మైపా నవీన్, పూజారి సూర్య ప్రకాష్, సాయి తేజను వారి దగ్గర నుండి హోండా షైన్ మోటార్ సైకిల్ని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. తిరిగి ఇట్టి కేసులో మెదటి ముద్దాయి అయిన దురిశెట్టి స్వామి నిరంజన్ మంగళవారం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా సారపాక వైపు నుండి భద్రాచలంనకు దొంగ మోటార్ సైకిల్ పై వస్తుండగా పట్టుకుని విచారించగా, ఆ వ్యక్తి ఇంతకు ముందు పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు, తరువాత కూడా దొంగతనాలు చేశాడని, ఈ కేసు తో పాటు మణుగూరు, గోదావరిఖని లో కూడా దొంగతనాలు చేసి వెల్లడైందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐతో పాటు ఎస్సై పివిఎన్ రావు లు ఉన్నారు.

# కూరగాయలు,పండ్ల ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**నారాయణపేట డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

నారాయణపేట జిల్లాలో కూరగాయలు పండ్ల ప్రాసెసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ అధికారులను ఆదేశించారు.నారాయణపేట కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఉద్యానవన శాఖ, నాబార్డ్ , రెవిన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే తొలిసారిగా నారాయణపేట జిల్లాలో కూరగాయల, పండ్ల ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గాను జిల్లాలో పది ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా మాట్లాడుతూ ఉద్యాన ఉత్పత్తిదారుల సంఘం తరపున రైతులు బృందంగా ఏర్పడి కూరగాయల, పండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని, రైతుల భాగస్వామ్యంతో పాటు నా బార్డు ద్వారా రుణ సౌకర్యం కూడా పొందవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని కొల్లాపూర్ మామిడి పండ్లకు విదేశాల్లో భారీగా డిమాండ్ ఉందని, అదేవిధంగా నారాయణపేట జిల్లాలో కూరగాయల , పండ్ల ప్రాసెసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తే మార్కెటింగ్, విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం ఉంటుందని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా జిల్లాలో కూరగాయల,పండ్ల ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు కోసం అవసరమైన, అనువైన పది ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వెంటనే గుర్తించాలని ఆర్డీవో రామచందర్ ఆయన ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు దామరగిద్ద, మాగనూరు మండలాల పరిధిలో ప్రభుత్వం స్థలాన్ని సేకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) అశోక్ కుమార్, నాబార్డ్ అధికారి నిఖిల్, తహాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు పదవులు చేపట్టిన సందర్భంగా పొంగులేటి అభిమానులు పాదయాత్ర...



## డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో గార్లఒడ్డు నరసింహ స్వామికి మొక్కులు చెల్లించిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున అసెంబ్లీకి ఎంపికై గెలిచిన శుభ సందర్భంలో సోమవారం ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్

108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, తాటి నరసింహారావు,షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వంకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య

ఖమ్మం/ వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారి స్వగ్రామ

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నారాయణపురం గ్రామానికి విచ్చేసిన

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందించి అభినందనలు తెలియజేసిన వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరిఫ్ పాషా, మైనార్టీ జిల్లా నాయకులు షేక్ మహమ్మద్ అలీ, స్వామి దాస్, సాహెబ్ ఫరీఫ్, ఖాదర్, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.



## అనాథ పిల్లలకు అండగా పల్లా కిరణ్...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్) ఖమ్మం నగరంలోని స్థానిక పోలియో హోమ్ లో సి.ఎస్.ఐ డాయాసిస్ వారి గర్ల్స్ %డ% బాయ్స్ హాస్టల్లో నివసిస్తున్న అనాథ బాల,బాలికలకు చలి తీవ్రత తట్టుకునే విధంగా రగ్గులు, కొత్త బట్టలు, పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్స్ మరియు అమ్మాయిలకు అవసరం అయిన నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్ కుమార్..ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ ఇకముందు కూడా వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, చదివే మీ అందరికీ పెద్ద ఆయుధమని, చదువు ద్వారా మీరు ఉన్నత స్థాయికి చేరుకోగలరని ధైర్యాన్ని ఇచ్చారు. అదేవిధంగా ఒక అన్నయ్య లాగా ఎల్లవేళలా తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.

## మానవత్వం చాటుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంం ఉసిరికాయలపల్లి లో కోటమైసమ్మ ఆలయంలో దర్శనానికి వచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ భాగ్యనగర్ తండా కి చెందిన బానోత్ శ్రీకాంత్ పుట్టుక నుంచి వికలాంగుడు.. ఎమ్మెల్యే వారు వస్తున్నారనే వార్త తెలుసు కొని తన అభిమాన నాయకుడు రాందాస్ నాయక్ ని కలవాలని ఆలయ ప్రాంగణంలో కి రావడం జరిగింది.. అది గమనించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అతని దగ్గరికి వెళ్లి అతని బాగోగులు అడిగి తెలుసుకున్నారు...అనంతరం తన సమస్య ని ఎమ్మెల్యే కి వివరించారు.. ఎమ్మెల్యే తక్షణమే స్పందించి అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యా పరిష్కారానికి చొరవ తీసుకోవడం ఆదేశించారు.









### పెద్ద మునగాల గ్రామం నుండి జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర...

ఖమ్మం/ వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాష్ట్ర మంత్రులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు పదవులు చేపట్టిన సందర్భంగా పొంగులేటి అభిమానులు జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పాదయాత్ర చేపట్టారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామం నుంచి ఎర్రుపాలెం మండలం జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు గ్రామ సర్పంచ్ పరికిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొంగులేటి అభిమానులు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పరికిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవి చేపట్టటం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులుగా పదవి చేపట్టటం అభినందనీయమని అన్నారు. తమ గ్రామంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గీయులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పాదయాత్రతో జమలాపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటామని మొక్కుకున్నామని తెలిపారు. మా కళ నెరవేరిందని అందుకే పాదయాత్ర చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన గ్యారంటీ పథకాలు సైతం వంద రోజుల్లో అమలు అవుతాయని మహిళలకు బస్సు ఫ్రీ సర్వీసు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయటం అభినందనీయమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో బిటెక్ విద్యార్థికి లాప్టాప్ వితరణ..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అధ్వర్యంలో వైరా మండలం సిరిపురం కు చెందిన బిటెక్ చదువుతున్న ముత్తయ్య కు లాప్టాప్ అందించారు.ఈ కార్యక్రమం లో ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ లయన్స్ విద్యా ట్రస్ట్ స్థాపించి దాని ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత ఉన్నత విద్యకై లాప్టాప్ అందించన ట్రస్ట్ చైర్మన్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ని అభినందించారు .అని తెలిపారు ఈ కార్యక్రమం లో డిస్టిక్ గవర్నర్ సిహెచ్ వి. శివప్రసాద్, మల్టిపుల్ చైర్మన్ తీగల మోహనరావు, జిఎం టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, ఉమెన్స్ కోఆర్డినేటర్ కొమ్మినేని భారతి ప్రసాద్,జెసి డాక్టర్ శ్రీధర్ గౌడ్, తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు

## 16 న అంకంపాలెం లో జిల్లా క్రాస్ కంట్రీ (పరుగు పందెం) చంపియన్షిప్...


BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

CIRCULAR

We are glad to inform you that the Bhadradri Kothagudem District Athletics Association is proposed to conduct DISTRICT CROSS COUNTRY CHAMPIONSHIP 2023 on 16.12.2023 3.00 pm at Asharam Girls High School (AGHS) ANKAMPALEM Dammapeta Mandal to pick up Bhadradri Kothagudem District Cross Country Team to take part in 9th Telangana State Cross Country Championship to be held on 23rd December 2023 at Kamareddy.

The following events will be conducted for various age groups:-

| Boys & Girls under 14 years | Boys & Girls under 16 years | Boys & Girls under 18 years | Boys & Girls under 20 years |
|---|---|---|---|
| Men | 10 KM | Women | 10 KM |
| Under 20 Jr Men | 8 KM | Under 20 Jr Women | 6 KM |
| Under 18 Boys | 6 KM | Under 18 Girls | 4 KM |
| Under 16 Boys | 2 KM | Under 16 Girls | 2 KM |

GENERAL:

1) This Championship is open to all for Bhadradri Kothagudem District athletes only.
2) No Entree fee for participation
3) First Three places winners will be presented with Merit Certificates & Medals.
4) The athletes should bring their age proof certificates before Age verification committee.
5) Boys & Girls under 14 years Born between 16.1.2008 & 15.1.2010
6) Boys & Girls under 18 years Born between 16.1.2006 & 15.1.2008
7) Boys & Girls under 20 years Born between 16.1.2004 & 15.1.2006
8) Men & Women : Above 20 Years
9) The athletes are advised to report on 16.12.2023 at 2.30 pm at the venue and for further Details contact Shri P Nagender Athletic Coach : 8328616737 Shri Ravi,PET 8897648486

K.MAHIDHAR
General Secretary
BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో ఈ నెల 16 న దమ్మపేట మండలం ,అంకంపాలెం గ్రామము ,ఆశ్రమ గర్ల్స్ హై స్కూలు గ్రౌండ్స్ నందు జిల్లా క్రాస్ కంట్రీ (పరుగు పందెం) ఛాంపియన్షిప్ నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు. ఈ పోటీలు పురుషులు ,మహిళల లకు 10 కిలోమీటర్ల పరుగుపందెం ,20 సంవత్సరాలా లోపు బాలురకు 8 కిలోమీటర్లు ,బాలికలకు 6 కిలోమీటర్లు ,18 సంవత్సరాలా లోపు బాలురకు 6 కిలోమీటర్లు ,బాలికలకు 4 కిలోమీటర్లు 16 సంవత్సరాలా లోపు బాల బాలికలకు 2 కిలోమీటర్లు పరుగు పందెం పోటీలు నిర్వహిస్తామని,పోటీలలో గెలుపొందిన వారికి మెడల్స్ ,మెరిట్ సర్టిఫికెట్లు బహుకరిస్తారని ,ప్రతిభ చూపినవారిని ఈ నెల 23 వ తేదీ కామారెడ్డి లో జరుగు రాష్ట్ర క్రాస్ కంట్రీ చంపియన్షిప్ కు పంపుతామని తెలిపారు .కావున జిల్లా లొని అథ్లెట్లు ఈ నెల 16 న సాయంత్రం 3 గంటల కు

శ్రీ రవి కుమార పిఈటి , ఆశ్రమ గర్ల్స్ హైస్కూ కి 8897648486 రిపోర్టు చేయలని, వివరాలకు పి .నాగేందర్ ,జిల్లా అథ్లెటిక్ కోచ్ 99636 59598 ను సంప్రదించాలని తెలిపారు.

## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు బీరువా వితరణ..




ఖమ్మం/ వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి ఒక్కరిది అని లయన్స్ క్లబ్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా స్థానిక ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మన్సూర్ అధ్యక్షతన క్లబ్బు సభ్యులు మిట్టపల్లి వెంకటరమణ శివ నాగభూషణం వారి దాతృత్వంతో పాఠశాలలో వివిధ సామాగ్రి భద్రపరచడం కోసం వారికి కావలసిన విధంగా ఇనుప బీరువాను తయారు చేయించి పాఠశాలకు అందించే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్ని చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉన్నారని వారి ద్వారా విద్యార్థులు మరింత చురుకుగా తయారవుతారని ఆయన అన్నారు. ఈ పాఠశాల చాలా కొత్తగా నిర్మించింది కావడంతో గతంలో కూడా ఈ పాఠశాలకు బ్యాగ్స్, పుస్తకాలు,డ్రెస్సులు,డిజిటల్ టీవీ ను, చైర్స్ ను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి వెంకటరమణ, శివ నాగభూషణం, వై బుచ్చి రామారావు, కట్ల సురేష్, ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మన్సూర్ ఉపాధ్యాయులు దయాకర్, ఎస్ఎంసి చైర్మన్ తల్లితండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ




కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్12(అక్షరం న్యూస్):హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని మహాత్మ జ్యోతి పూలే రెసిడెన్షియల్ స్కూల్ (బాలురు),కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఆకునూర్,జిల్లా పరిషత్ హై స్కూల్ వెన్కేపల్లి, జిల్లా పరిషత్ హై స్కూల్ ఆకునూరు లో పదవ తరగతి చదువుతున్న 140 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్ )ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జ్యోతి పూలే ప్రిన్సిపాల్ తాడూరి రవీందర్,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయ శివాలయంలో రుద్రాభిషేకములు...

- **లక్ష బిల్వర్చన 360 శివలింగాలకు 11 సార్లు రుద్రాభిషేకం. శివుడికి అన్నపూజ..**

ఖమ్మం/వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

వైరా మండల కేంద్రంలోని శృంగేరి జగద్గురు మహాసంస్థానం శ్రీ జ్ఞానానందనాథ ఆశ్రమం రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయం పాత శివాలయంలో ఉదయం 5 గంటల నుండి మహాన్యాస రుద్రాభిషేకములు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు కార్తీక మాసోత్సవంలో చివరి రోజు సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి భక్తులు తెల్లవారుజామునే తలంటు స్థానాలు ఆచరించి శివుడిని దర్శించుకుని పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. అర్చకులు కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి వేదమంత్రాలు వల్లిస్తూ శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శివుడికి ఇష్టమైన రోజు సోమవారం మాస శివరాత్రి సందర్భంగా

వైరా సాయిబాబా మందిరంలో ఉదయం అర్చకులు ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో మాదినేని దుర్గా ప్రసాద్ సునీత దంపతులు అభిషేకాలు నిర్వహించి స్వామివారికి పసుపు కుంకుమ గంధం పూలు పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు తలంటు స్థానం ఆచరించి మడికట్టుకొని శుభ్రతతో వండిన అన్నంను భక్తులతో కలిసి వేదమంత్రోత్సరణాల ఉచ్చరిస్తూ శివలింగానికి అది విగ్నేశ్వరుడికి రూపంగా తయారు చేశారు. స్వామి వారికి అమ్మవారు లకు నంది వాహనానికి కన్నుల పండుగగా అన్నాభిషేకం (అన్న



పూజ) నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఇంగువ ఉమా శంకర్ శాస్త్రి కేతముక్కుల అనిరుద్ శర్మ మాట్లాడుతూ చతుర్థి సోమవారం మాస శివరాత్రి ఉదయం 9 గంటల నుండి మహా లింగార్చన 360 శివలింగములకు 11సార్లు రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు సాయంత్రం 6 గంటలకు లక్ష బిల్వార్చన మహా శివ పడిపూజ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ప్రీతిగా 2000 మందికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించామని నీరాజన మంత్రపుష్పం కూష్మాండ గుమ్మడికాయ పూజ ఆదిత్యాది నవగ్రహ సమేత శ్రీ మహా మృత్యుంజయ హెూమం జరిపామని తెలిపారు. కార్తీక మాసంలో శివ పూజలో అన్న లింగార్చనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు ఆవు పాలు పెరుగుతూ కలిపిన అన్నమును శివలింగానికి అద్ది శివుడి ఆకారం ఆకృతులను తయారు చేసి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందన్నారు. అన్నంతో అభిషేకించినా అధికార ప్రాప్తి మోక్షము దీర్ఘాయువు కలుగునని భక్తులకు వివరించారు. అర్చన అనంతరం ప్రసాదంగా భక్తులు స్వీకరించి శివుడి కృపకు ప్రాప్తులైనారని తెలిపారు. మండలంలోని శివాలయాల్లో షిరిడి సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుండే పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరారు. పూజా కార్యక్రమంలో భక్తులు కేతముక్కల హైమావతి, ఇంగువ సాయి లలిత సాదినేని వెంకటేశ్వరరావు వెంకట కృష్ణారావు వ్యాస్ సుధాకర్ ఇందిర నిఖిల్ అవినాష్ మల్లికార్జున్ చిట్యాల పుల్లయ్య పొడపాటి నాగేశ్వరరావు మిద్దె సుబ్బారావు తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి శ్రీనివాస్ మూర్తి 20 మంది వేద పాఠశాల విద్యార్థులు అవధానులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్తాను...

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

ఖమ్మం/ వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరగడానికి కృషి చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. మంగళవారం అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర నాయకులు కూనంనేని సాంబశివరావును ఖమ్మంలో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని, అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు 5 లక్షల మంది ఉన్నారని, అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తుల విలువ సుమారుగా రూ.1000 కోట్లు ఉంటుందని, అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సింది కేవలం 500 కోట్లు మాత్రమేనని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకుని బాధితులకు డబ్బులు



చెల్లిస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకుని బాధితులకు డబ్బులు చెల్లించే విధంగా చూడాలని, అగ్రిగోల్డ్ సమస్యను నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర నాయకులు నల్లబోలు సునీత, ఎన్.అనసూర్య, పుష్పా, రాజకుమారి, మునగంటి వీరబ్రహ్మాచారి, పుచ్చకాయల రాంబాబు, ఎస్.డి. పాషా, వి. రాజు, కె.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సి.యస్.సి. మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాదుకు దీటుగా తమ కళాశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పలు బహుళజాతి కంపెనీలతో యమ్.ఒ.యు. ఒప్పందాలను కుదుచ్చుకొని ఆయా కంపెనీలతో విద్యార్థులు ప్లేస్మెంట్లు సాధించేందుకు అవసరమైన శిక్షణలు, అవగాహనా కార్యక్రమాలతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఖమ్మం యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు గత సంవత్సరం ఇటువంటి విదానాల వల్ల రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్లు సాధించటం గర్వకారణం అన్నారు. తమ కళాశాలలో విశేష అనుభవం కలిగిన అధ్యాపకులను ఏర్పాటు చేసి విద్యాబోధన గావిస్తునట్లు పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలన్నారు. దీనితో పాటు కళాశాలలో మంచి స్నేహితులను ఎంచుకొని

వారి సలహాలు, సూచనలతో పాటు సీనియర్ల తో సత్సంబందాలు కలిగి వారి సలహాలు, సూచనలు కూడా తీసుకోవాలన్నారు. అదే విధంగా కళాశాలకు విదిగా హాజరవుతూ అధ్యాపకులు బోదించే అంశాలను నేర్చుకోవాలన్నారు.

తద్వారా తల్లిదండ్రుల కలలను నెరవేర్చే విధంగా విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. తమ కళాశాలలో నూతన సాంకేతికతకు అనుగుణంగా భవిష్యత్తులో కూడా పలు





కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణం రూపొందించామని తెలిపారు. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని పేర్కొన్నారు. విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా”జి. ధాత్రి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షకు అనుగుణంగా వారి పిల్లలను తయారుచేసేందుకు యాజమాన్యం కృషి చేస్తుందని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ డా” జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు ప్లేస్మెంట్స్ లక్ష్యంగా తమ కళాశాలలో బోధన జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా” కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా” ఎ.వి.వి. శివ ప్రసాద్,

జి. ప్రవీణ్ కుమార్, డా” జె. రవీంద్రబాబు, డా” యస్. శ్రీనివాసరావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి ఒక్కరిది...

- **ఘూట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ**



ఖమ్మం/వైరా డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

వైరా లోని స్థానిక ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మన్సూర్ అధ్యక్షతన క్లబ్బు సభ్యులు మిట్టపల్లి వెంకటరమణ శివ నాగభూషణం దాతృత్వంతో పాఠశాలలో వివిధ సామాగ్రి భద్రపరచడం కోసం వారికి కావలసిన విధంగా ఇనుప బీరువాను తయారు చేయించి పాఠశాలకు అందించారు. జరిగిన కార్యక్రమంలో మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్ని చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉన్నారని వారి ద్వారా విద్యార్థులు మరింత చురుకుగా తయారవుతారని ఆయన అన్నారు ఈ పాఠశాల చాలా కొత్తగా నిర్మించింది కావడంతో గతంలో కూడా ఈ పాఠశాలకు బ్యాగ్స్, పుస్తకాలు,డ్రెస్సులు,డిజిటల్ టీవీ ను, చైర్స్ ను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో , రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి వెంకటరమణ, శివ నాగభూషణం రీజన్ సెక్రెటరీ వై బుచ్చి రామారావు కట్ల సురేష్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మన్సూర్ ఉపాధ్యాయులు దయాకర్ ఎస్ఎంసి చైర్మన్ తల్లితండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

- **స్త్రీలను గౌరవించడం నేర్చుకోండి**
- **తప్పుడు ప్రచారాలు మానుకోండి**
- **బీఆర్ఎస్ ప్రభుత్వం మాఫీల ప్రభుత్వమే తప్ప మాఫియాల ప్రభుత్వం కాదు**



రాజన్న సిరిసిల్ల బ్యూరో డిసెంబర్ 12 (అక్షరం న్యూస్): అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం మాఫీల ప్రభుత్వమే తప్ప మాఫియాల ప్రభుత్వం కాదని జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డి మరియు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరికాదని తెలంగాణ ఉద్యమం నుండి మొదలుకొని తెలంగాణ సాధించిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు కేసిఆర్ అందించిన సంక్షేమ ఫలాలు దేశమే అబ్బుర పరిచేలా ఉన్నాయని అన్నారు. సిరిసిల్లలో ఇంత అభివృద్ధి చేసిన కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సిరిసిల్ల లో మాఫియా రాజ్యం ఏలుతోందని కేకే అనడం సరికాదన్నారు. ఆటో డ్రైవర్లకు టాక్సీలు మాఫీ చేశామని, చిన్న కారు, సన్నకారు రైతులకు రుణమాఫీ చేశామని, మత్స్యకారులకు వాళ్ళ అభివృద్ధి కోసం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసామని ఇలా చెప్పుకుంటూ పోతే బిఆర్ఎస్ సర్కార్లో అన్నిమాఫీలే తప్ప మాఫియాలు లేవని గుర్తు చేశారు. ఇంకొకసారి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం మాను కోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు. కేకే మహేందర్ రెడ్డి మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడడం సరికాదని స్త్రీలను గౌరవించడం మన దేశ సంస్కృతి అని కేకే గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఇట్టి సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ దార్ణం లక్ష్మీనారాయణ, కుంభాల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**డాక్టర్ రత్న మనోహర్**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఇటీవల వర్షాలు కురిసిన సందర్భంగా నీటి నిల్వలో ఉండి దోమలు వృద్ధి చెందే అవకాశమున్నదని కాబట్టి ప్రతిరోజు తమ పరిధిలో ఉన్న గ్రామాలలో డి వాటరింగ్ కార్యక్రమాలు చేయాలని తెలిపినారు అదేవిధంగా గ్రామ ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ వ్యాధి అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు రక్త మార్పిడి ద్వారా మరియు ఒకరు వాడిన సోదులు సిరంజి లు ఇతరులు వాడటం వల్ల, మరియు హెచ్ఐవి ఉన్న తల్లుల ద్వారా బిడ్డకు ఈ వ్యాధి సంక్రమిస్తుందని తెలియజేశారు. ఈ వ్యాధి భారీన పడకుండా ఉండాలంటే ముఖ్యంగా ప్రజలు అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు పెట్టుకోవద్దని ,ఒకరు వాడిన రోజులు సిరంజిలను ఇంకొకరు వాడుకోవద్దని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పల్లె దవకానా వైద్యులు, సూపర్వైజర్లు, ఎం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై అవగాహన సదస్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్





ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం టిటిడిసి లో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై స్వయం సహాయక సంఘ సభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలను కేంద్ర బిందువుగా చేసుకొని మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా, సమాజంలో, ఆర్థిక వ్యవస్థ లో భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని ఆయన అన్నారు. వయస్సు, ఆర్థిక తేడాలు లేకుండా మహిళలందరూ ఉచితంగా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళ లు ఆర్థికంగా ఎదగాలి, విద్యావంతులు కావాలనే ప్రభుత్వ సంకల్పమని ఆయన తెలిపారు. చదువు, నైపుణ్యం, తెలివితేటలు ఉండి, ఉన్న ఊరులో సరైన ఉపాధి దొరకక, దూర ప్రాంతాలకు వెళ్లి రవాణా ఖర్చు లకు భయపడి ఉపాధికి దూరం అవుతున్నారని, ఉన్నత చదువులకు రవాణా భారం భరించలేక దూరం అవుతు న్నారని, ఈ పథకంతో ఈ ఇబ్బందులు పూర్తిగా తీరనున్నాయని ఆయన తెలిపారు. మహిళల లేబర్ ఫోర్స్ రోజు రోజుకు తగ్గుతుందని, పది సంవత్సరాల క్రితం 40 శాతం ఉంటే, ఇప్పుడు 21 శాతానికి చేరు కుందని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళల లేబర్ ఫోర్స్ పెరుగుతుందని, దీనితోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. చేయూత క్రింద ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల రూపాయల నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 10 లక్షల రూపాయలకు పెంచినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని టి హబ్ లో 115 రకాల పరీక్షలు చేపడుతున్నట్లు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానల్లో నమూనాలు సేకరించి, జిల్లా కేంద్రంలోని టి హబ్ కు పంపుతారని, పరీక్ష ల రిపోర్టులు ఫోన్లకు వస్తాయని ఆయన అన్నారు. వైద్య రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో విద్యాచందన, ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్. వెంకన్న, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, డీఆర్డీఏ ఏపీఎం, డిపిఎం, ఏసీ లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు..





ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గాడాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలిసిన సందర్భంగా సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తల్లాడ జిల్లా మండల నాయకులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని కోరుతూ నియోజకవర్గంలో గెలోపొందినందుకు వారికి హార్ధిక శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు మర్రెళ్ల లక్ష్మణరావు , సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, దుండేటి వీరారెడ్డి , అన్నారుగుడెం విడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్), నల్లబోతు రామారావు, దీవిల కృష్ణయ్య, వెమిశెట్టి నాగన్న, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, దుగ్గిదేవర కృష్ణయ్య, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు....

మెదక్ బ్యూరో/ హత్నూర/ ,డిసెంబర్,12( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ సార్వతిక ఎన్నికల లో గెలుపొందిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కీ ముషీరాబాద్ దగ్గరలో ఎంపీపీ వావిలాల నర్సింలు



ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మండల బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల యువత అధ్యక్షులు కిషోర్ యూత్ నాయకులు గౌస్ సీనియర్ నాయకులు ఎండి హబీబ్ బాబా ఎండి సాజిత్ వెంకట్ గౌడ్ కిషన్ గౌడ్ కృష్ణ యాదవ్ శేఖర్ గౌడ్ జగదీష్ మమత యాదగిరి సంతు మల్లేష్ పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ జిల్లా / అంబేద్కర్ భవన్ / అక్షరం న్యూస్ :హన్మకొండ లోని అంబేద్కర్ భవన్ లో ఈ రోజు కాజీపేట 47, 48, 61, 62, 63 డివిజన్లు హన్మకొండ లోని 31, 49 వ డివిజన్ కు చెందిన లబ్దిదారులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందచేశాడు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజాకీయాలకు అతీతంగా అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అందిస్తుందని, ఎవరు కూడా దళారుల చేతిలో మోసపోవద్దని అన్నాడు. ఈ నెల 15 వ తేదీ దాటితే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు నిధులు వెనక్కి వెలుతాయి కాబట్టే ఇంతమంది కుటుంబాలను ఇబ్బంది పెట్టకూడనే ఉద్దేశంతోనే ఏం.ఆర్.ఓ కార్పొరేటర్లు అందరూ కలిసి అత్యవసరంగా సమావేశపరిచి లబ్దిదారులకు చెక్కులు అందచేయడం జరిగిందని అన్నాడు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ అబూబాకర్, సయ్యద్ రజాలి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.




# చల్లా రంగయ్య మృతి పార్టీకి తీరని లోటు నున్న నాగేశ్వరరావు...



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

సోమవారం సాయంత్రం అనారోగ్య కారణంతో ఖమ్మం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మంగళవారం చల్లా రంగయ్య స్వగృహం తల్లాడ లో భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న రంగయ్య ఎస్ఎఫ్ఐ లో డివైఎఫ్ఐ లో ప్రజానాట్యమండలలో పనిచేసి పార్టీలో వివిధ పదవులలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశారు 1995 నుంచి 2000 సంవత్సరం వరకు తల్లాడ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా మండల ప్రజలకు ప్రజా ప్రతినిధిగా సేవ చేశారని పార్టీ అభివృద్ధిలో తన వంతు కృషి చేశారని తన చివరి వరకు పార్టీ కోసం పని చేశారని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ కోసం కృషి చేసిన చల్లా రంగయ్య మృతి పార్టీకి తీరని లోటని ఆయన ఆశయాల సాధన కోసం పనిచేయటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. రంగయ్య కుటుంబానికి నా తరపున పార్టీ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేసే కుటుంబానికి పార్టీ అంటగా ఉంటుందని అన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యురాలు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, తాతా భాస్కరరావు, తాళ్లపల్లి కృష్ణ, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, పులి కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య, సాయన్న, ప్రకాష్ రావు, కళ్యాణ కృష్ణయ్య, గుంటుపల్లి వెంకటయ్య, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, రాజబోయిన సైదులు, ఐలూరి కోటిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులు



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

తిరుమల శ్రీవారిని మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర నూతన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దర్శించుకున్నారు.. స్వామివారి నైవేద్య విరామ సమయంలో కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్న వారికి టీటీడీ అధికారులు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు.. దర్శన అనంతరం హుండీలో కానుకలు సమర్పించి మ్రొక్కులు చెల్లించారు, ఈ సందర్భంగా ఆలయ రంగనాయకుల మండపంలో భట్టి విక్రమార్క కుటుంబానికి పండితులు వేదాశీర్వచనం అందజేయగా,

టీటీడీ ఈఓ ధర్మారెడ్డి శేషవస్త్రం తో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను, 2024 టీటీడీ డైరీ, క్యాలండర్ ను అందజేశారు.. అనంతరం ఆలయం వెలుపల భట్టి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా రెండు తెలుగు రాష్ట్రాలపై ఉండాలని , రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మకమైన అద్భుతమైన తీర్పును ఇచ్చారని ,తాను నిర్వర్తించే ఆర్థిక శాఖలో ఆర్థిక వనరులు అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని,పార్టీ పరంగా ఆరు గ్యారంటీలను నేరవేస్తామని భట్టి మీడియాతో అన్నారు.

# సారథినగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వెంటనే ఉపయోగంలోకి తేవాలి...

**జిల్లా కలెక్టర్ కు మంత్రి తుమ్మల ఆదేశం....**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 12 (అక్షరంన్యూస్)

గతంలో తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం ఎమ్మెల్యేగా వున్న సమయంలో నిర్మాణం పూర్తైన సారథినగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కొన్ని రాజకీయ కారణాల వలన ఈ రోజు వరకు ప్రారంభానికి నోచుకోలేదు,తిరిగి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం ఎమ్మెల్యేగా గెలిచి,మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఎన్నికల ప్రచారంలో సారథినగర్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా నేడు రైల్వే అండర్ బ్రిడ్జిని వెంటనే ఉపయోగంలోకి తేవాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు,కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు, దీంతో ఆ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన అండర్ బ్రిడ్జి అందుబాటులోకి రానున్నడంతో సారథినగర్ ప్రజలు హర్షాతిరేఖాలు వెలిబుచ్చారు.



# ఎంపీ ధీరజ్ సాహూ ఆఫీసులో 500 కోట్లను ఐటీ శాఖ పట్టుకుంది

**బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆరుముల్ల పోశం**

మంచిర్యాలబ్యూరో,డిసెంబరు12,(అక్షరం న్యూస్):జార?ండ్ రాష్ట్రంలోని ఎంపీ ధీరజ్ సాహూ ఆఫీసులో 500 కోట్ల రూపాయలను ఐటీ శాఖ దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుందని మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముల్ల పోశం అన్నారు.ఆ చూస్తే..జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మాస్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆరోజు ఆందోళన నిర్వహించారు.ఆ సందర్భంగా ఆరుముళ్ల పోశం మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అవినీతి మరొకసారి బయటపడిందని తెలిపారు.కాగాజార?ండ్ రాష్ట్రంలోని ఎంపీ ధీరజ్ సాహూ తన ఆఫీసులోదాదాపు 500 కోట్ల రూపాయలు ఐటీ శాఖ సోదాలు చేసి పట్టుకోవడం జరిగిందని ఆ పెద్ద సొమ్ము దొరకడం అనేది దేశంలోనే ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు.కేవలం కాంగ్రెస్కు మాత్రమే ఆ ఘనత తగ్గుతుందని ఆ మాదిరిగా దేశంలో అవినీతి సొమ్మును విస్తరిస్తూ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కోసం శతవిధాలుగా ఆ పార్టీ ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు.కేంద్ర ఇంటిలిజెన్స్ ఐటీ శాఖలు పసిగట్టి ఆ సొమ్మును వెతికి తీయడం జరిగిందని ఇటీవల కాలంలో జరిగిన తెలంగాణ ఎలక్షన్లో కాంగ్రెస్ విచ్చలవిడిగా సొమ్మును పంచి అధికారంలోకి రావడం జరిగిందని పేర్కొన్నారు.అనంతరం బిజెపి ఐటీ సెల్ సోషల్ మీడియా మండల ఇన్చార్జి వేముల అశోక్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారెంటీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టేవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుందని తెలిపారు.ఆ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఠాగూర్ దన సింగ్,బిజెపి బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సాయి,బిజెపి పట్టణ నాయకులు వైద్య శ్రీనివాస్,ఉరుసు నరసయ్య,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.



# కార్తీకమాసం నేలరోజుల అన్నదానం ముగించిన మంచిర్యాల వాసవి క్లబ్

మంచిర్యాలబ్యూరో,డిసెంబరు12,(అక్షరం న్యూస్):పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంచిర్యాల వాసవిక్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం కార్యక్రమాన్ని సుమారు నెలరోజుల పాటు నిర్వహించారు.కార్తీక మాసం సందర్భంగా నవంబర్14వ తేదీన మంచిర్యాల ఐబి చౌరస్తాలో ప్రారంభమైన ఆ కార్తీక మాస అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మంగళవారంతో పూర్తి చేశారు.ఆ సందర్భంగా వాసవిక్లబ్ నాయకులు మాట్లాడుతూ..మంచిర్యాల వాసవిక్లబ్ 2023 సంవత్సరంలో అనేక రకాల సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేసామని దాంట్లో భాగంగానే ప్రతి నెల పౌర్ణమి,అమావాస్యలలో అన్నదాన కార్యక్రమాలతో పాటు కార్తీక మాసంలో నెల రోజుల పాటు నిరుపేదలకు అన్నదానం చేసినట్లు వివరించారు.అలాగే ఈ నంవత్సరం కార్యవర్గం ద్వారా దాతల సహకారంతో అన్నదానాలతో పాటు వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం,అమ్మవారి జయంతి వేడుకలు,గోదావరినది తీరంలోని గౌతమేశ్వర ఆలయంలో ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను వైభవంగా నిర్వహించడంతో పాటు శిథిలావస్థకు చేరిన గౌతమేశ్వర ఆలయం దాతల సహకారంతో మరమ్మత్తు పనులను నిర్వహించి పున:ర్మించే పనులు వేగంగా జరుగుతున్నట్లు వివరించారు.ఆ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షుడు నలుమాను ప్రవీణ్,కార్యదర్శి యెర్రం వెంకటేశ్,కోశాధికారి చిలువేరు మహేష్,జోన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం చైర్మన్ పుల్లూరి బాలమోహన్,వికెఎస్సి ఇంచార్జి పుత్తూరి రమేష్,నాయకులు తోట రాజయ్య,చందూరి ప్రభాకర్,చిటుమల్ల శ్రీనివాస్,కాసం కృష్ణ,చకినారపు రమేష్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బాస్ రెండు జిల్లాల కలెక్టర్లను కలిసిన వర్ధనపేట ఎమ్మెల్యే: కే.ఆర్. నాగరాజు







వరంగల్ జిల్లా /హన్మకొండ /అక్షరం న్యూస్ :వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వరంగల్, జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ శ్రీమతి. పి. ప్రావిణ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ శ్రీమతి. సిక్తా పట్నాయక్ లను బోకేలు , శాలువాల తో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహు ఇంట్లో కొన్ని వందల కోట్ల నల్లధనం ఎక్కడిది?

**-పెసరు విజయచందర్ రెడ్డి**





వరంగల్ జిల్లా /సంగెం /డిసెంబర్ 12/అక్షరం న్యూస్.

రాహుల్ గాంధీ సన్నిహితుడు రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహు ఇంట్లో కొన్ని వందల కోట్ల నల్లధనం ఎక్కడిది.కాంగ్రెస్ దీనిపై స్పందించాలని, దేశ ప్రజలకు జవాబు ఇవ్వాలని బిజెపి డిమాండ్ చేస్తూ నిరసనగా బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సంగెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్ ఛౌకీధార్, మైనారిటీ మోర్చ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా, మండల ప్రధాన కార్యదర్శి కీసరీ వీరయ్య, గొర్ల కాపరుల సెల్ కన్వీనర్ జక్క చేరాలు, ధళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ల్యాదల్ల రమణ, సీనియర్ నాయకులు నరహరి సమ్మిరెడ్డి, కోయ సుబ్బారావు, మండల ఉపాధ్యక్షుడు ముకుందం, కోశాధికారి కూస కరుణాకర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు హన్మకొండ యాకుబ్, శక్తి కేంద్ర ఇన్చార్జులు రాంబాబు, హన్మకొండ స్వామి, బూత్ అధ్యక్షులు బోనాల కోమురయ్య, ఇమ్మడి బాబు, రమణాచారి, సింగారపు శ్రీనివాస్, ప్రభాకర్, ముస్కురాజు భరత్ జలికె ఐలయ్య గుండేటి పవన్ సాయి శేఖర్ మెధరి స్వాగత్ తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు వెలుగు జాతీయ అవార్డు గ్రహీత కొంపెల్లి అంబేద్కర్...

బచ్చన్నపేట/డిసెంబర్11/అక్షరం న్యూస్:

ప్రపంచాన్నే గడగడ వణికిస్తున్న కరోనా క్లిష్ట పరిస్థితుల్లో జనగామ జిల్లా నర్మెట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన కొంపెల్లి అంబేద్కర్ చేసిన వివిధ రకాల సేవలును గుర్తించి తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ వారు జాతీయ అవార్డును అందజేశారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని కలిసి వారికి నిత్యవసర సరుకులు, కూరగాయలు, గుడ్లు, పండ్లు, పప్పు దినుసులు, సహాయం చేశానని తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వచ్ఛంద సంస్థ వారు ఈ సందర్భంగా అంబేద్కర్ ని సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతు... నా సేవలను తెలుగు వెలుగు సాహితి వేదిక వారు గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేయడం చాలా ఆనందంగా ఉందనీ హర్షం వ్యక్తం చేశారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. పలువురు నాయకులు, గ్రామస్థులు ఆయనను అభినందించారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన గోపాలమిత్ర సభ్యులు



**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 12**

(అక్షరం న్యూస్ ) ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన చింతకుంట విజయరామరావును తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి గోపాలమిత్ర సభ్యులు ఈ కార్యక్రమంలో గోపతి ప్రవీణ్ ఓదెలు తిరుపతి జానీ ఎం తిరుపతి రవీందర్ సురేష్ శ్రీనివాస్. ఫక్రుద్దీన్. తోపాటు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జన్మదిన వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 12 (అక్షరం న్యూస్):

రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్ది వెంకటనారాయణ 76 పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది వెంకటనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గుడికందుల రాజు, చిట్కూరి అనిల్, పోగుల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణంపై ఆటో డ్రైవర్ల నిరసన



మహబూబాబాద్ /కొత్తగూడ /డిసెంబర్ 12/అక్షరం న్యూస్:- మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండల కేంద్రంలో కొత్తగూడ,గంగారం,ఆటో డ్రైవర్లు నిరసన తెలియజేశారు, వివరాల్లోకి వెళితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ ల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయానానికి సంబంధించిన గ్యారెంటీలో ఉచిత బస్సు ప్రయాణంపై తొలి సంతకం చేసిన , తదుపరి నుండి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది, ఉచిత ప్రయాణం వల్ల మూలన పడిన ఆటోలు, ఆటో డ్రైవర్లు తమ కుటుంబాలకు కష్టనష్టాలను అనుభవిస్తూ రోజువారి కూలిగా ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్ల పరిస్థితి దారుణమై చిద్రమైపోయింది, రేక్క డితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో ఆటో తీస్తేనే జీవితం గడిచేటటువంటి రోజుల్లో కూడా ప్రజలను గమ్య స్థానాలకు చేర్చుతూ తన కుటుంబ పోషణ చూసుకుంటున్న ఆటో డ్రైవర్లు ఏ ప్రభుత్వాల మీద ఆధారపడకుండా ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోడ్డున పడ్డ లక్ష లాది ఆటో డ్రైవర్ల కుటుంబాలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం వల్ల తమ ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు,మేము చదువుకున్న కూడా మాకు ఉద్యోగాలు రాకనే కుటుంబం భారం పడడంతో జీవనోపాధి కోసం ఆటోలను ఫైనాన్స్ లో తీసుకువచ్చి ఆటో లు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా మని అన్నారు,ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్కీము మంచిదే అయి నప్పటికీ మా జీవితాలను కూడా ప్రభుత్వం ఆలోచించాలని కోరారు,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు,బస్సు ప్రయా ణంలో నిరు పేద, మధ్యతరగతి ధనిక కుటుంబా లకు కూడా ఫ్రీ బస్సు ప్రయాణం అమలు చేయ డంతో రోడ్డున పడిన ఆటో కార్మికులు ఆటో డ్రైవర్లు, ప్రభుత్వం పున రాలోచించి ఆటో డ్రైవర్ల కు న్యాయం చేయాలని కోరారు. నిరసన కార్యక్రమంలో ఉమ్మడి కొత్తగూడ గంగారం మండలా లకు చెందిన ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని నిర సన తెలియజేశారు,

# నూతన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



మెదక్ బ్యూరో/ హత్నూర/ ,డిసెంబర్,12( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ సార్వతిక ఎన్నికల లో గెలుపొందిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి కీ ముషీరాబాద్ దగ్గరలో ఎంపీపీ వావిలాల నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మండల బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల యువత అధ్యక్షులు కిషోర్ యూత్ నాయకులు గౌస్ సీనియర్ నాయకులు ఎండి హబీబ్ బాబా ఎండి సాజిత్ వెంకట్ గౌడ్ కిషన్ గౌడ్ కృష్ణ యాదవ్ శేఖర్ గౌడ్ జగదీష్ మమత యాదగిరి సంతు మల్లేష్ పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల అవరనంలో వైన్ షాప్

- వైన్స్ షాపును ఇక్కడి నుంచి వెంటనే తరలించాలి
- లేకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాము



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 12 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి వెంబడి సాయిబాబా గుడి కార్నర్ వద్ద ప్రారంభమైన వైన్ షాపును వెంటనే అక్కడినుండి మార్చకుంట్టే ధర్నాకు సిద్ధం అని బీజేవైమ్ చొప్పదండి శాఖ డిమాండ్ చేసింది. ఇటీవల టెండర్లలో వచ్చిన వైన్స్ షాపు చొప్పదండి వైన్స్ పేరీట ఉన్న వైన్ షాపు చొప్పదండి పట్టణంలో ఉన్న సాయిబాబా గుడికి , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు మరియు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని,కళాశాలకు వచ్చే విద్యార్థులకు దారిలో మందు బాటిళ్లు, దిస్పొ గ్లాసులు ,తాగిన మత్తులో వారు చేసేటి టాయిలెట్స్ రాకపోకలకు ఇబ్బంది కలిగే చేసే విధంగా ఉన్నదని,కావున విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది పడకుండా, గుడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకొని ,దీనిని వేరే స్థలంలోకి మార్పు చేయగలరని కోరుచున్నామని బీజేవైమ్ డిమాండ్ చేస్తుందని తెలిపారు..లేకపోతే విద్యార్థులతో రోడ్డుమీద బైఠాయించి ధర్నాకు కూర్చుంటామని బీజేవైమ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం లో బీజేవైఎం నాయకులు కళ్యాణ్ పవన్, , తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో బీసీ బాలుర గురుకుల పాఠశాల మంజూరు చేయ్యాలి

**ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, జేరిపోతుల జనార్ధన్**



హుస్నాబాద్/సిద్దిపేట డిసెంబర్ 12(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ నియోజకవర్గానికి మహాత్మా జ్యోతిరావు పూలే(బీసీ సంక్షేమ)బాలుర గురుకుల పాఠశాలను మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ని కోరారు.మంగళవారం రోజున హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్కి ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ లోని సంక్షేమ గురుకుల పాఠశాలల గురించి వివరించి,హుస్నాబాద్ బీసీ బాలుర గురుకుల పాఠశాల లేకపోవడం వల్ల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి అక్కడ నచ్చక మధ్యలో చదువు ఆపేస్తున్నారని,4 జిల్లాలకు కేంద్రంగా ఉన్న హుస్నాబాద్ లో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల తీసుకువస్తే ఇక్కడి విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించారని జనార్ధన్ అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేల్పుల ప్రసన్న కుమార్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్ముల భాస్కర్ నాయకులు జె గణేష్ ఉన్నారు..

## బీజేఎంసీలో సమస్యల పరిష్కారానికి చొరవ

**- మేయర్ బుర్ర మహేందర్గౌడ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 12/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మునిసిపల్ కార్పొరేషన్ లో సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్గౌడ్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో అభివృద్ధి పనులకు సంబంధించి అదికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రధానంగా వీధిదీపాల నిర్వహణ, అదేవిధంగా ఇంజనీరింగ్ పెండింగు పనులు, త్వరితగతిన పూర్తి చేయాలని, ఏదైన సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోబి.జె.ఎం.సి. ఎ.ఈ. రాజ కుమార్, అర్.ఓ. నిర్మలా, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు, ఈఈ ఎస్ ఎల్ అధికారి నవీన్, బీ.జే.ఎం.సి ఎలెక్ట్రీషన్లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 12/ అక్షరం న్యూస్ : వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ మణికొండ ఆధ్వర్యంలో ప్రతీ అమావాస్య రోజు అన్నదానం చేయనున్నట్లు వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ అధ్యక్షులు ఓలం యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమావాస్య రోజున అన్నదానము మధ్యాహ్నం 12 గంటల నుంచి వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫీసులో నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రజలు విచ్చేసి అన్న ప్రసాదమును స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వరకే రాజకీయాలు.. ఇప్పుడు అభివృద్ధి మాత్రమే మా లక్ష్యం...



హుస్నాబాద్/సిద్దిపేట డిసెంబర్ 12(అక్షరం న్యూస్ )

శాసనసభ సభ్యునిగా, రవాణా శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పొన్నం ప్రభాకర్ తన సొంత నియోజకవర్గమైన హుస్నాబాద్ లో మంగళవారం రోజున పర్యటించారు.హుస్నాబాద్ పర్యటనలో భాగంగా మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజలతో మమేకం మయ్యారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం హుస్నాబాద్ టౌన్ మున్సిపాలిటీ కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని అందులో భాగంగా ఇప్పటికే ఎన్నికైన కౌన్సిలర్లు పార్టీల తోటి సంబంధం లేకుండా ఏ సమస్య చెప్పినా వెంటనే స్పందించి తన వంతుగా అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలని... ఎన్నిక తర్వాత కేవలం ప్రజలకు సేవ చేయడానికి తన పూర్తి సమయం వెచ్చిస్తానని తెలిపారు. ఇప్పటికే పాలకవర్గం తన దృష్టికి తీసుకువచ్చిన రింగ్ రోడ్డు మరియు సెంట్రల్ లైటింగ్ తో పాటుగా నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. గౌరవెల్లి నిర్వాసితులకు ఒప్పించి మెప్పించి వారికి పునరావాసం ఏర్పాటు చేయిస్తానని. అలాగే అర్హులైన వారందరికీ ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులు సమస్యలు ఉండవని అన్నారు.గతంలో తాను పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినప్పుడు కరీంనగర్ లో వరంగల్లో కూడా అందుబాటులో లేని పాస్పోర్ట్ కార్యాలయాన్ని తెచ్చామని.. అదేవిధంగా అదే అంకితభావంతో హుస్నాబాద్ కు కూడా కేంద్రీయ విద్యాలయాన్ని మరియు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. పట్టణ సుందరీకరణలో భాగంగా ఎల్లమ్మ చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇక ఇదే నా ఊరు అని ఇదే నా నివాసం అని నా ఇంటిని బాగు చేసుకునే బాధ్యత నా మీద ఉందని. అన్ని వర్గాల ఆమోదంతో అందరి అభిప్రాయాలతో అభివృద్ధిలో ముందుకు వెళ్దామని మున్సిపాలిటీ కౌన్సిలర్లను మరియు పట్టణ ప్రముఖులను ఉద్దేశించి తెలియజేశారు.

### -ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్..

హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు.ఈ సందర్భంగా రోగుల బాగోగులను అడిగి ఒక ఆత్మీయునిలా తెలుసుకున్నారు. పసి పిల్లలతో ఆడుకుంటూ ఆస్పత్రి మొత్తం సందడిగా కలియ తిరిగారు.అనంతరం వైద్యుల మరియు స్టాఫ్ నర్స్ ల పనివేళలు, సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని తెలియజేశారు. ఇదే సమయంలో ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల బంధువుల కోసం ప్రతి అమావాస్య రోజు వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో రోగుల బంధువులకు భోజనాన్ని వడ్డించారు.. ఇకనుండి ఈ సేవలు నెలలు కేవలం రెండు రోజులు కాకుండా నెల అంతా కూడా ప్రతిరోజు అన్నదానం చేయాలని పట్టణంలో ప్రముఖులకు,వర్తకులకు సూచించారు. తాను కూడా ప్రతి పౌర్ణమి రోజు తన తండ్రి గారి జ్ఞాపకార్థం అన్నదానం చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి గొప్ప ఆలోచనతో చేసిన నిత్య అన్నదాన పిలుపుకు పట్టణంలోని అనేకమంది ప్రముఖుల నుండి వెంటనే స్పందన వచ్చి చాలామంది తమ కూడా నెలలో ఒకరోజు అన్నదానం చేస్తామని మంత్రికి వాగ్దానం చేశారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో మంత్రి మొక్కను నాటారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం : మాజీ వార్డ్ మెంబెర్ విష్ణువర్ధన్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 12/ అక్షరం న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని వట్టినాగులాపల్లి మాజీ వార్డ్ మెంబెర్ విష్ణువర్ధన్ తెలిపారు. వట్టినాగులపల్లిలో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానికంగా చేపట్టిన 100 ఫీట్ల రోడ్డులో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేసేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.గత కొంత కాలంగా డ్రైనేజీ మ్యాన్హోల్ పాడైపోయి ఇబ్బందికరంగా మారడంతో స్థానికులు ఆయన దృష్టికి సమస్యను తీసుకురావడంతో అధికారులకు చర్చించి మ్యాన్హోల్ మరమ్మత్తులను చేయించడం జరిగిందన్నారు. దీంతో స్థానిక ప్రజలు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వట్టినాగులపల్లి అధ్యక్షులు పి.రాజు, బక్కని సాయి, బెంజిమెన్, బీ.విక్కీ, ఎం.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిలో కాంగ్రెస్‌ది 70ఏళ్ల చరిత్ర

### మరోమారు ట్వీట చేస్తూ ప్రధాని విమర్శలు

**న్యూఢిల్లీ, డిసెంబర్12అక్షరం న్యూస్ :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ పార్టీ అవీనీతి పై చురకలు వేశారు. ఒడిశాలోని డిస్టిలరీలపై వరుస దాడుల్లో సుమారు రూ.350 కోట్ల నల్లధనం, 3 కిలోల బంగారు అభరణాలను ఆదాయం పన్ను శాఖ స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో మోదీ తాజా ట్వీట్ చేశారు. ఇండియాలో...డబ్బు దోపిడీ ఫిక్షన్ స్టోరీలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ ఉంది కదా, వాళ్ల దోపిడీ చరిత్ర 70 ఏళ్లు, ఆ చరిత్ర లెజెండ్రీ. ఆ లెజెండ్రీ దోపిడీలను ఇంకా లెక్కపెడుతూనే ఉన్నారని అంటూ మోదీ ట్వీట్ చేశారు. పట్టుబడిన కరెన్సీ నోట్లు, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఉన్న ఒక వీడియోను బీజేపీ పోస్ట్ చేసింది. స్పానిష్ హిట్ సిరీస్ 'మనీ హీస్ట్'పై బీజేపీ క్రియేట్ చేసిన మార్ఫ్‌డ్ వీడియోను మోదీ షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ కల్చర్

- పదేళ్లుగా బిఆర్ఎస్ దురాగతాలకు పాల్పడింది
- కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ విమర్శలు

న్యూఢిల్లీ, డిసెంబర్12 అక్షరం న్యూస్ :

పదేళ్లలో బీఆర్ఎస్ అందరినీ మోసం చేసిందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. కానీ కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని పాలన చేస్తుందని అన్నారు. మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ కల్చర్‌లోనే ఉందన్నారు. సోమవారం నాడు ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నేతలను ఇబ్బంది పెట్టింది. కేసీఆర్ దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి మాట తప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయదని అంటున్నారు.. కర్ణాటక వెళ్లి చూడాలి. బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వం ఆరు నెలలు కూడా ఉండదని వ్యాఖ్యలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పింది.. ఏమైందని కిషన్ రెడ్డిని అడుగుతున్నాను. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అన్ని హామీలు పూర్తి చేస్తాం. ఇప్పటికే రెండు హామీలు అమలు చేస్తున్నాం అని హనుమంతరావు స్పష్టం చేశారు. 'మహిళలకు ఫ్రీ బస్ పథకం అమలు చేస్తున్నాం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ కల్చర్. కాంగ్రెస్ పేదలకు భూములు ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని తీసుకుంది. కేవలం ధనవంతులకు మాత్రమే బీఆర్ఎస్ న్యాయం చేసింది. కేసీఆర్ ఇంటికో ఉద్యోగం, మూడెకరాల భూమి అన్నారు కానీ ఇవ్వలేదు. ధరణి పోర్టల్ ద్వారా భూములు లాగేశారు దాన్ని రద్దు చేయాలి. రెవెన్యూ శాఖలో తప్పులు జరిగాయి. ప్రభుత్వం పడిపోతుందనే స్టేట్మెంట్‌పై . బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు కామెంట్ చెయొద్దు. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మారు అందుకే సోనియాగాంధీ తెలంగాణ వచ్చారు' అని హనుమంతురావు స్పష్టం చేశారు.

## రాజస్థాన్ సిఎంగా భజన్‌లాల్ శర్మ

**ఖరారు చేసిన బిజెపి అధిష్టానం**

**జయపుర, డిసెంబర్12 అక్షరం న్యూస్ :**

రాజస్థాన్ ముఖ్యమంత్రిపై సస్పెన్స్ ఎట్టకేలకు వీడింది. రాజస్థాన్ ముఖ్యమంత్రిగా భజన్ లాల్ శర్మను ఎన్నుకున్నారు. రాజధాని జైపూర్‌లో జరిగిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో భజన్ లాల్ శర్మను బీజేపీ ఎల్పీగా ఎన్నుకున్నారు. మాజీ సీఎం వసుంధర రాజే.. భజన్ లాల్ పేరును ప్రతిపాదించగా బీజేపీ ఎమ్మెల్యేలు అంగీకారం తెలిపారు. దాంతో రాజస్థాన్ తదుపరి ముఖ్యమంత్రి గా భజన్ లాల్ శర్మ త్వరలో ప్రమాణం స్వీకారం చేయనున్నారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన దాదాపు 9 రోజుల తర్వాత రాజస్థాన్ సీఎం పేరు ఖరారుచేశారు..రాజస్థాన్ ముఖ్యమంత్రి ఎవరనే సస్పెన్స్‌కి బీజేపీకి తొమ్మిదిరోజుల తర్వాత తెరదించింది. కొత్త సీఎంగా భజన్‌లాల్ శర్మ పేరును ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర పరిశీలకులు రాజ్‌నాథ్ సింగ్, సరోజ్ పాండే, వినోద్ తవాడే సమక్షంలో జరిగిన సీఎల్పీ సమావేశానంతరం ఏకగ్రీవంగా భజన్‌లాల్ పేరును ప్రకటించారు. సంగనేర్ నియోజకవర్గం నుంచి భజన్‌లాల్ శర్మ తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 56 ఏళ్ల శర్మ ఏబీవీపీలో తొలుత పనిచేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా మూడుసార్లు పనిచేసి బీజేపీకి సుదీర్ఘ కాలంగా సేవలందిస్తూ వస్తున్నారు. ముఖ్యమంత్రి పదవికి మాజీ సీఎం వసుధరా రాజే, అర్జున్ రామ్ మేఘ్వాల్, గజేంద్ర సింగ్ షెకావత్, అశ్విని వైష్ణవ్, కైలాష్ చౌదరి, దియా కుమారి, అనిత్ భదేల్ పేర్లు ప్రముఖంగా వినిపించినప్పటికీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ భజన్‌లాల్ శర్మ పేరును ఖరారు చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 199 స్థానాలకు 115 స్థానాలను బీజేపీ గెలుచుకుంది.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ రాజీనామా

- ఇంకా ఆమోదించని గవర్నర్ తమిళిసై
- కోర్టులో కేసు ఉండడమే కారణమని భావన

**హైదరాబాద్, డిసెంబర్12**అక్షరం న్యూస్.
టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామాను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించలేదు. సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జనార్ధన్ రెడ్డి సమావేశమైన తరువాత అతడు రాజీనామా చేశారు. రాజీనామాను ఆమోదించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం అని రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రస్తుతం పుదుచ్చేరిలో ఉన్నారని వివరించాయి. జనార్థన్ రెడ్డి రాజీనామా లేఖ గవర్నర్ పరిశీలనలో ఉందని వెల్లడించాయి. పుదుచ్చేరిలో ఉన్న గవర్నర్‌కు అన్ని వివరాలు పంపించామని పేర్కొన్నాయి. పేపర్ లీకులు అయినప్పుడే నిరుద్యోగుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రపతికి గవర్నర్ తమిళసై లేఖ రాశారు. అప్పుడు దానిని డీఓపీటీకి రాష్ట్రపతి అధికారులు పంపించారు. టీఎస్ పీఎస్సీ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని .. ఏం జరిగిందో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి అక్కడి నుంచి లేఖ అందింది. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించకుండా సైలెంట్‌గా ఉండిపోయింది. ఇపుడు ప్రభుత్వం మారగానే టీఎస్ఎస్‌పీఎస్సీ చైర్మన్ రాజీనామా లేఖ ఇచ్చారు. ఇప్పటికే కోర్టులో పేపర్ లీకు కేసు ఉంది. గతంలో చర్యలు తీసుకునేలా బోర్డును పుర్తిగా రద్దు చేసేలా ముందుకి వెళ్లడమా..? లేదంటే జనార్దన్ రెడ్డి రాజీనామాను ఆమోదించడమా? అనే దానిపై గవర్నర్ సందిగ్ధంలో ఉన్నారు. రాజీనామా ఆమోదిస్తే పేపర్ లీకు సంగతి అంతేనా అనే ఆలోచనలో గవర్నర్ తమిళి సై ఉన్నారు. లీగల్ ఒపీనియన్ తీసుకోవడంతో పాటు.. ప్రస్తుత రాష్ట్ర సర్కార్ స్టాండ్ తెలుసుకునేందుకు సీఎస్‌కు లేఖ రాసే అవకాశం ఉంది.

# నరహంతకుడు సత్యం యాదవ్ అరెస్ట్

**పలు హత్య కేసుల్లో నిందితుడిగా గుర్తింపు**

**నాగర్‌కర్నూలు, డిసెంబర్12**అక్షరం న్యూస్.
సీరియల్ కిల్లర్ సత్యం యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా హత్య చేసిన సత్యం యాదవ్‌పై పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. నిజానికి సత్యం యాదవ్‌పై రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో 12 నుంచి 16 కేసులు ఉన్నాయని.. 20 మందికి పైగా ఇతని చేతిలో బలి అయినట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం తాంత్రికుడు సత్యం యాదవ్ పోలీసుల అదుపులో ఉన్నారు. హత్యలకు సంబంధించిన వివరాలను మంగళవారం జోగులాంబ జోన్ డీఐజీ చౌహన్ మీడియాకు వివరించారు. ఇప్పటి వరకు 11 హత్యలకు సంబంధించి సత్యం యాదవ్ ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై విచారణ చేపట్టనున్నట్లు చెప్పారు. పోలీసు కస్టడీలోకి తీసుకుని మరిన్ని కేసులపై విచారణ జరుపుతామని డీఐజీ చౌహాన్ వెల్లడించారు. జిల్లాలో నరహంతకుడి ఘాతుకాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. తాంత్రిక పూజలతో నమ్మించి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 20కి పైగా హత్య చేశాడో నరహంతకుడు. సత్యం యాదవ్ అనే వ్యక్తి ప్రజల అమాయకత్వాన్ని, అవసరాన్ని ఆసరాగా చేసుకుని తాంత్రిక పూజలతో సంఘంలో పెద్దమనిషిగా చలామణి అయ్యాడు. ఆ ఆసరాతోనే అటు పోలీసులు, ఇటు రాజకీయ నాయకులతో పరిచయాలు పెంచుకుని ఓ పార్టీలో నాయకుడిగా మారాడు. ఇక తనకు ఎదురు ఉండదని భావించి అరాచకాలు మొదలుపెట్టాడు. అయితే హైదరాబాద్‌లో జరిగిన ఓ హత్యలో అతడి ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే నాగర్‌కర్నూలు జిల్లాలోనే కాకుండా హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పలు దురాగతాలకు పాల్పడినట్లు వారి దృష్టికి వచ్చింది. అతడి పాపాలతో కొన్నింటిని ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. తాంత్రికుడు సత్యం యాదవ్ వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగ్‌పూర్ గ్రామంలో 2020 ఆగష్టు 14న గుప్తనిధుల తవ్వకాల కోసం ఒకే ఇంట్లో నలుగురిని హతమార్చిన సంఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. గన్యాగుల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కుమారుడికి బ్యాంకులో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి లక్షల విలువైన ప్లాట్లను రాయించుకున్నాడు. అయితే ఉద్యోగం ఇప్పించలేదని బాధితుడు గొడవ చేయడంతో అతడిని హతమార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులోనూ సత్యం యాదవ్ ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతపురం జిల్లాలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనలోనూ, హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి మిస్సింగ్ కేసులోనూ సత్యం యాదవ్ హస్తం ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. అధికారికంగా ప్రకటించనప్పటికీ ఇవి మచ్చుక కొన్ని మాత్రమే అని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌కు స్థానచలనం

- హైదరాబాద్ సిపిగా కొత్తకోట శ్రీనివాసరెడ్డి
- సైబరాబాద్ సిపిగా అవినాశ్ మహంతి
- రాచకొండ సిపిగా సుధీర్ బాబు
- నార్కోటిక్ బ్యూరో డైరక్టర్‌గా సందీప్ శాండిల్యా
- డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని స్టీఫెన్ రవీంద్ర,చౌహాన్‌లకు ఆదేశం
- డిజిపి అంజనీకుమార్‌పై సస్పెన్షన్ ఎత్తేసిన ఎన్నికల సంఘం

**హైదరాబాద్, డిసెంబర్12**అక్షరం న్యూస్.
తెలంగాణలో పలువురు ఐపిఎలస్‌ల బదిలీలు జరిగాయి. పలువురికి కొత్త పోస్టులను ఇవ్వగా పాతవారిని డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా ఐపీఎస్ బదిలీలకు మొదటిసారి శ్రీకారం చుట్టారు. కీలకమైన బాధ్యతల్లో ఉన్న ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో కమిషనర్లను బదిలీ చేస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం.

# ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే

- విభజన చట్టంలోనే దీనిని పొందుపరిచారు
- నాటి ప్రధాని మన్మోమన్ హామీ కూడా ఇచ్చారు
- మరోమారు ప్రత్యేకహోదా కోసం ప్రయత్నిస్తా
- త్వరలోనే తెలంగాణ భవన్ నిర్మాణం చేపడతాం
- తెలంగాణకు మణిహారంగా రీజినల్ రింగ్ రోడ్డు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ, డిసెంబర్12 అక్షరం న్యూస్.
ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని, విబజన చట్టంలోనే ఇది ఉందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని, అందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హోదా ఇస్తామని... అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఏపీని ఆదుకోవాలన్న లక్ష్యంతోనే పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక స్పెషల్ స్టేటస్ హామీ ఇచ్చారని అన్నారు. విభజన వేళ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఎప్పుడో హోదా దక్కేదని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. డిల్లీలో పర్యటిస్తున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి ఏపీ భవన్‌కు వెళ్లారు. అక్కడ పలు బ్లాక్‌లను మంత్రి పరిశీలించారు. ఉమ్మడి ఏపీ భవన్ ఆస్తుల వివరాలు, రాష్ట్ర వాటాను అధికారులు మ్యాప్ ద్వారా ఆయనకు వివరించారు. ఆ తర్వాత తెలంగాణ భవన్ నిర్మాణ స్థలాన్ని కోమటిరెడ్డి పరిశీలించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణ పనులు చేపట్టాలనుకుంటున్నట్లు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఏపీ భవన్‌కు చెందిన ఆస్తులను పరిశీలించామన్న ఆయన.. తెలంగాణ భవన్ నిర్మాణ వివరాలను సీఎంకు వివరిస్తానన్నారు. ఇప్పటికే నిర్మాణం ఆలస్యమైందన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉమ్మడి ఏపీ భవన్ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఎలాంటి వివాదం లేదని స్పష్టం చేశారు. త్వరలో రీజనల్ రింగ్ రోడ్ పనులు ప్రారంభిస్తామన్నారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఛైర్మన్‌ను కలిసి చర్చిస్తానన్న ఆయన, గత ప్రభుత్వం రూ. 300 కోట్ల విషయంలో ప్రాజెక్టు ముందుకు వెళ్లకుండా చేసిందన్నారు. రూ. 20 వేల కోట్ల విలువైన ప్రాజెక్టు పూర్తిగా కేంద్రం భరిస్తోందన్న కోమటిరెడ్డి, యుటిలిటీ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కోరిందన్నారు. గత ముఖ్యమంత్రి రూ. 300 కోట్లు ఇవ్వలేమని లేఖ రాయడంతోనే పనులు ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. 340 కి.మీ పొడవైన రీజనల్ రింగ్ రోడ్ తెలంగాణకే మణిహారం అని, సగం తెలంగాణ రాష్ట్రం దీని కింద కవర్ అవుతుందన్నారు. దేశంలో మరెక్కడా ఇంత పెద్ద రింగ్ రోడ్డు ప్రాజెక్టు లేదన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి యుటిలిటీ ఖర్చులు భరిస్తామంటూ కేంద్రానికి లేఖ రాయిస్తానన్నారు. నెల రోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేలా చూస్తామని, రూ. 60 కోట్లకు ఒక టెండర్ చొప్పున బిట్లుగా పనిని విభజించి త్వరగా పూర్తయ్యేలా చూస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నల్గొండ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఆయన ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేశారు. 1999, 2004, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. నల్గొండ స్థానం నుంచి వరసగా 3 సార్లు విజయం సాధించిన తొలి సభ్యుడిగా పేరు సంపాదించుకున్నారు. వైఎస్, రోశయ్య మంత్రివర్గాలలో ఐటీ, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిగా పని చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖల మంత్రిగా పని చేసిన ఆయన, తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2011 అక్టోబరు 5న మంత్రి పదవికి రాజీనామా చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 4500 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2022 ఏప్రిల్ 10న శాసనసభ ఎన్నికల స్టార్ క్యాంపెనర్‌గా నియామకం అయ్యారు. 2023 సెప్టెంబర్ 20న కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో స్థానం సంపాదించారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నుంచి పోటీ చేసి విజయం సాధించి...మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

# పంచాయితీ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం





- ఓటమితో పార్టీ కార్యకర్తలు కుంగిపోవద్దు
- ముందంతా మంచి కాలం ఉంది: హరీష్ రావు

**సంగారెడ్డి, డిసెంబర్12** అక్షరం న్యూస్. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా మని మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. ఓడిపోయామని కుంగిపోవద్దు.. వచ్చే పంచాయతీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపించాలని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డిలో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రమంతా కొంత ఇబ్బంది ఉన్నా సంగారెడ్డిలో మాత్రం ఈ సారి గులాబీ జెండా ఎగిరింది. చింతా ప్రభాకర్ ఆరోగ్యం దెబ్బ తిన్నా ప్రతి ఒక్క కార్యకర్త అభ్యర్థిగా కష్టపడి పని చేశారని ప్రశంసించారు. అధికార పార్టీ వాళ్లు మన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు. టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అయినా ఇబ్బందులు ఎదుర్కొని ఎన్నో విజయాలు సాధించామన్నారు. 2004 లో కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణపై కేసీఆర్ కి ఉన్న ప్రేమ ఇతరులకు ఉండదని పేర్కొనర్నారు. 14 ఏండ్లు కష్టపడి, పదవులు గడ్డి పోచల్లా వదిలేసి తెలంగాణ తెచుకున్నామని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు పొంగిపోలేదు ..లేనప్పుడు కుంగిపోలేదు. బీఆర్ఎస్ అధికార పక్షంలో ఉన్నా ప్రతి పక్షంలో ఉన్నా మనమెప్పుడు ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. తెలంగాణాని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టింది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. వాళ్లు మనకంటే బాగా చేయాలని కోరుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం కొట్లాడుదాం అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడే వారికే భవిష్యత్తు మనకే ఉంటుందని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. అందరం కలసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓటమిపై సమీక్ష జరుపుదాం. తప్పొప్పులు సరి చేసుకొని ప్రజల పక్షాన నిలబడుదామన్నారు.

# ఆందోళనకరంగా పౌరసరఫరాల శాఖ

- ఏకంగా రూ.56వేల కోట్ల నష్టం
- 12శాతం మంది రేషన్ వినయోగించడం లేదు
- కొత్త కార్డులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- పౌరసరఫరాల శాఖ సమీక్షలో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, డిసెంబర్12** అక్షరం న్యూస్. పౌరసరఫరాల శాఖ ఆర్థికపరిస్థితి ఆందోళనకరంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత పాలకుల వల్ల శాఖలో తప్పిదాలు జరిగాయని.. ఏకంగా రూ.56వేల కోట్ల నష్టంలో ఉందని మంత్రి చెప్పారు. మంగళవారం నగరంలోని సివిల్ సప్లై భవన్ లో మంత్రి ఉత్తమ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 12 శాతం వినియోగదారులు రేషన్‌కార్డులు ఉపయోగించడం లేదని చెప్పారు. కొందరు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. గ్యాస్ సిలిండర్ హామీ వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలోనిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలో రైతుల నుంచి సివిల్ సప్లై శాఖ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న బియ్యం సరఫరా విషయంలో మరింత పారదర్శకంగా ఉండాలన్నారు. 1.8 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామని, కానీ ప్రజలు వాటిని ఉపయోగించుకుంటున్నారా అన్నది మనం గమనించాలని ఆధికారుకులకు సూచించినట్లు తెలిపారు. కిలో 39 రూపాయలు పెట్టి బియ్యం సేకరించి ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామని.. కానీ, అవి పేదలు తినకపోతే ఇంత పెద్ద గొప్ప ఉచిత బియ్యం పథకం నిరుపయోగం అవుతుందని అన్నారు. మొక్కుబడిగా కాకుండా లోపాలు ఎక్కడ ఉన్నాయో వెతకాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బియ్యం పేదలకు ఎలా ఉపయోగకరమైన పథకంగా ఉంటుందో అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. రేషన్ బియ్యాన్ని కొందరు పక్కదారి పట్టిస్తున్నారని.. పేదలకు ఇస్తున్న బియ్యం వారు తినే విదంగా ఉండాలి తప్ప.. దుర్వినియోగం కావొద్దని అన్నారు. మిల్లర్ల సమస్యలపైనా అధికారులతో చర్చించామని తెలిపారు. కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. పేదలకు నాణ్యమైన రేషన్ బియ్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609